
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5

కృష్ణా జిల్లా వార్తలు
శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

ప్రతిపాదిత ఇన్నర్ రింగ్ రోడ్డు



కొత్త దారిలో..

ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చే యోచన

- ఈస్ట్ బైపాస్ రద్దు కావడం.. ఆ కొరత తీర్చడం కోసమే..
- కాజ-చోడవరం మీదుగా కేసరపల్లి వరకు మొదటి పనులు
- కేసరపల్లి నుంచి విజయవాడ వెస్ట్ బైపాస్‌లోకి..
- అమరావతి ప్రధాన రహదారులకూ సమ్మిళితం
- ఇబ్రహీంపట్నం రింగ్ నుంచి కొండపల్లి దిగువన వెస్ట్ బైపాస్‌కు అనుసంధానం
- చోడవరం వద్ద డ్యామ్ తరహా బ్రిడ్జి ప్రతిపాదన
- తాజా ఆలోచనలతో ఖర్చు తగ్గే అవకాశం
- ప్రజల డిమాండ్లతో అధికారుల్లో కొత్త ఆలోచనలు

ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణం విషయంలో కొత్త ఆలోచనలు, సరికొత్త ప్రతిపాదనలు వస్తున్నాయి. విజయవాడ ఈస్ట్ బైపాస్ రద్దయిన నేపథ్యంలో ఈ రింగ్‌రోడ్డును మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. పాత అలైన్‌మెంట్ విషయంలో అనేక సవరింపులు చేయాలన్న వాదనలు వినిపిస్తుండగా, సీఆర్‌డీఏ అధికారులు, ప్రజాప్రతినిధులు కూడా సహేతుకమైనవని భావిస్తూ ముందడుగులు వేస్తున్నారు.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : విజయవాడ నగరంలో 14 లక్షల మంది జనాభా నివసిస్తున్నారు. నగరం మూడుదిక్కులా 30 కిలోమీటర్లలోపు శివారు ప్రాంతాలన్నీ విజయవాడతో సమానంగా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తున్నాయి. మొదట్లో నగరం నుంచి బయటకు వెళ్లాలంటే.. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజీ మాత్రమే దిక్కువగా ఉండేది. నగర విస్తరణతో కనకదుర్గ వారధి నియమించారు. కొద్దికాలం తర్వాత రెండో బ్రిడ్జి నిర్మాణం కూడా జరిగింది. ఆ తర్వాత నుంచి విజయవాడ నగరం.. కానూరు వరకు పెరిగిపోయింది. ఇలాంటి దశలో వీజీటీఎం-ఉడా (సీఆర్‌డీఏకు ముందున్న పట్టణాభివృద్ధి సంస్థ) ప్రస్తుత ఇన్నర్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ ప్రకారం అర్ధ వలయాకారపు రింగ్‌ను వేయాలన్న ఆలోచన చేసింది. ప్రస్తుతం ఇన్నర్ అలైన్‌మెంట్ సాగే చోడవరం వద్ద బ్రిడ్జి ఏర్పాటుచేసి అర్ధ వలయాకారపు రోడ్డు వేయాలన్నది అప్పటి ప్రణాళిక. అప్పట్లో కార్యరూపం దాల్చలేదు. దాదాపు రెండు దశాబ్దాలుగా కృష్ణానదిపై మరో బ్రిడ్జి లేదు. ఇలాంటి పరిస్థితుల్లో విజయవాడ ఈస్ట్ బైపాస్ ఎంతో అవసరంగా మారింది. దీనిద్వారా ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్ పెట్టాలనుకున్నారు.

తూర్పు బైపాస్ రద్దుతో కొత్త ఆలోచనలు

తూర్పు బైపాస్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. ఈ రద్దు వల్ల ఏర్పడ నున్న ఇబ్బందులను అధిగమించాలంటే మాత్రం తప్పనిసరిగా ఇన్నర్ రింగ్ రోడ్డులో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరం ఉంది. ప్రజల మిగతా 6లో..

ధాన్యం..దైన్యం

జిల్లాలో నిలిచిన ధాన్యం కొనుగోళ్లు

- కుప్పల మీదే 4 లక్షల టన్నుల ధాన్యం
- టార్గెట్ పూర్తయ్యిందంటున్న అధికారులు
- ఇదే అదనుగా తక్కువ ధరకు అడుగుతున్న మిల్లర్లు
- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. రైతుల వద్ద కుప్పల మీదే నాలుగు లక్షల టన్నుల ధాన్యం ఉంది. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొంటామన్న పౌరసరఫరాలశాఖ అధికారులు తమ టార్గెట్లు దాదాపు పూర్తయ్యాయంటున్నారు. పొలాల్లోనే ఉన్న ధాన్యం గురించి ప్రశ్నిస్తే మౌనవ్రతం పాటిస్తున్నారు. మిల్లులకు టార్గెట్‌లు పెంచే విషయంలో ఎలాంటి సమాచారం, హామీ ఇవ్వకుండా మిన్నకుండిపోతున్నారు. ఏటా మార్చి నెలాఖరు వరకు జిల్లాలో రెండో విడతగా ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అనుమతులు ఇస్తుంది. ఈ ఏడాది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎంతమేర ధాన్యం కొనుగోలుకు అనుమతులు వస్తాయనే అంశంపై సందిగ్ధత నెలకొంది.


మచిలీపట్నం మండలంలో దర్శనమిస్తున్న వరి కుప్పలు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: జిల్లాలోని 1.65 లక్షల హెక్టార్లలో గత ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేశారు. 9.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. ఇప్పటివరకు 5.24 లక్షల టన్నుల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేసింది. చల్లపల్లి, మొవ్వ, ఘంటసాల, మచిలీపట్నం, కోడూరు, గూడూరు, పామర్రు, ఉయ్యూరు, నాగాయలంక తదితరమండలాల్లో ఇంకా నాలుగు లక్షల టన్నుల ధాన్యం కుప్పల రూపంలో ఉంది. రైతులు తమ వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు చేయాలని రైతు సేవా కేంద్రాలు, మిల్లర్ల వద్దకు వెళితే టార్గెట్‌లు పూర్తయ్యాయని చెబుతున్నారు. అధికారుల నుంచి అనుమతులు వచ్చేవరకు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సర్వర్‌లో ధాన్యం వివరాలు నమోదు చేయడానికి అవకాశం లేదని మిల్లర్లు, రైతు సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బంది అంటున్నారు. ధాన్యం ఆన్‌లైన్ చేస్తారనే ఆశతో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు ఇప్పటి వరకు 60 వేల టన్నులకుపైగా ధాన్యం ముందస్తుగానే మిల్లులకు తరలించారు. మిల్లుల వద్దకు చేరిన ధాన్యం విక్రయించినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి అవకాశం లేకపోవడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసేందుకు టార్గెట్ పూర్తయిందనే కారణాలు చూపి మిల్లర్లు ఈ ధాన్యం వివరాలను ఆన్‌లైన్ చేయకుండా జాప్యం చేస్తున్నారు. రైతుల ఇబ్బందుల నేపథ్యంలో తమ వద్ద ఉన్న ధాన్యం, ఇంకా కుప్పల రూపంలో ఉన్న ధాన్యం కొనుగోలు చేసేందుకు మిల్లులకు టార్గెట్‌లు పెంచాలని కోరుతూ పౌరసరఫరాల శాఖ కార్యాలయం చుట్టూ మిల్లు యాజమానులు తిరుగుతున్నారు. శాసన సభ్యులు, మంత్రులు, ఎంపీలు ఎవరైనా జేసీ లేదా పౌరసరఫరాలశాఖ అధికారులకు చెబితే జిల్లాలోని ఒకటి, రెండు మిల్లులకు రూ.5వేలు, రూ.10వేల క్వింటాళ్ల మేర టార్గెట్‌లు పెంచి సరిపెట్టేస్తున్నారు. తమకు టార్గెట్ పెంచలేదనే కారణం చూపి మిగతా మిల్లర్లు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలేదు.

ప్రభుత్వంపైనే రైతుల ఆశలు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లుగా మిల్లర్లు ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసిన 24 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో ధాన్యం నగదు జమ చేస్తున్నారు. ప్రభుత్వం ద్వారా ధాన్యం విక్రయిస్తే వెంటనే నగదు రావడం, ప్రస్తుతం ధాన్యంలో తేమశాతం లేకపోవడంతో 75 కిలోల బస్తాకు రూ.1,725 నుంచి 1740 వరకు పూర్తిస్థాయిలో మద్దతు ధర లభిస్తుందని మిగతా 6లో..

ప్రైవేటుగా విక్రయిద్దామంటే ధర తగ్గించి అడుగుతున్నారు

మిల్లు యజమానులు తమకు ఇచ్చిన టార్గెట్‌లు పూర్తయ్యాయని, ధాన్యం కొనుగోలు చేయలేమని చెబుతూనే ప్రైవేటుగా ధాన్యం విక్రయిస్తే 75కిలోల బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.1,725 అయితే వీరు రూ.1500 నుంచి 1600 మించి ధర ఇవ్వలేమని చెబుతున్నారు. ధాన్యం నగదు ఇవ్వడానికి వారం రోజులు, లేకపోతే 20 రోజుల సమయం పడుతుందని షరతులు విధిస్తున్నారు. మిల్లర్లు ధాన్యం ధరలో కోత పెడుతుండటంతో బస్తాకు రూ.150 నుంచి 200 వరకు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి కొల్లు రవీంద్రకు 12వ ర్యాంకు

- మంత్రులకు ర్యాంకులు ప్రకటించిన కూటమి ప్రభుత్వం



మచిలీపట్నం,ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు 12వ ర్యాంకు లభించింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఈ ఆరు నెలల కాలవ్యవధిని పరిగణనలోకి తీసుకుని మంత్రుల పనితీరు ఆధారంగా నిర్ణయించిన ర్యాంకులను గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు ప్రకటించారు. కృష్ణాజిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర 12వ ర్యాంకుతో మెరుగైన స్థానంలో ఉన్నారు.

అల.. కృష్ణాతీరాన

- పశ్చిమ కృష్ణా తీరం.. టెంపుల్ టూరిజానికి అనుకూలం
- జగ్గయ్యపేట నుంచి ముక్త్యాల మీదుగా పరిటాల వరకు పుణ్యక్షేత్రాలు
- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రజల ఆకాంక్ష

6



అల.. కృష్ణాతీరాన

ఆధ్యాత్మిక కేంద్రాలకు ఆరామం.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు నెలవైన పవిత్ర కృష్ణానదీ తీరం వెంబడి ఎన్నో ప్రముఖ దేవాలయాలు ఉన్నాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలున్న జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఏళ్లు గడుస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదన కాగితాలకే పరిమితమైంది. ఎన్టీఆర్ జిల్లా పశ్చిమ కృష్ణా తీరప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

-కంచికచర్ల - ఆంధ్రజ్యోతి

పశ్చిమ కృష్ణా తీరం..టెంపుల్ టూరిజానికి అనుకూలం

- జగ్గయ్యపేట నుంచి ముక్త్యాల మీదుగా పరిటాల వరకు పుణ్యక్షేత్రాలు
- ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని ప్రజల ఆకాంక్ష





ముక్త్యాల వద్ద ఉత్తర, తూర్పు దిక్కుల్లో ప్రవహిస్తున్న కృష్ణానది

పవిత్ర కృష్ణానది ఉత్తర వాహిని ముక్త్యాల క్షేత్రం

పడమటి కనుమల్లో పుట్టిన కృష్ణమ్మ తూర్పుగా ప్రవహిస్తూ జగ్గయ్యపేట మండలం ముక్త్యాల దగ్గర ఉత్తర దిశగా మరలి మరలా తూర్పుగా ప్రవహిస్తుండటంతో ఈ క్షేత్రం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ ఉత్తర వాహినిలో స్నానమాచరిస్తే కాశీలో స్నానమాచరించిన పుణ్యఫలం దక్కుతుందన్నది పురాణగాథ. ఈ క్షేత్రంలో రెండు భవాని ముక్తేశ్వరస్వామి దేవాలయాలు ఉన్నాయి. కృష్ణానది గర్భంలో ఒకటి. గ్రామంలో మరొకటి ఉన్నాయి. కృష్ణానదిలోని దేవాలయం ఆరు మాసాలు నీటిలో మునిగి ఉంటుంది. ఆ సమయంలో దేవతలు అక్కడ పూజలు చేస్తారని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్షేత్రాన్ని త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు, బ్రహ్మరుషి వశిష్ఠుడు సందర్శించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోంది. భరద్వాజ మహారుషి ఈ క్షేత్రంలో పూజలు నిర్వహించి కృష్ణానది ఆవలి ఒడ్డు గుంటూరు జిల్లాలో ఆశ్రమాన్ని ఏర్పాటు చేశారని ప్రతీతి. ముక్త్యాల క్షేత్రాన్ని గురించి, క్షేత్ర ప్రాశస్త్యం గురించి బ్రహ్మాండ పురాణంలో భీమసేన జాతకం, నెరవణి జాతకం, నాగార్జునుడు రచించిన రసరత్నాకరం అనే గ్రంథాల్లో లిఖించబడి ఉంది. ఈ క్షేత్రంలో భవానీ ముక్తేశ్వరస్వామి స్ఫటిక లింగాకారంలో భక్తులకు దర్శనమిస్తుంటారు. కోరిన కోర్కెలు తీరుస్తుంటాడని ప్రతీతి. ఇక్కడి నుంచి బయలుదేరే కృష్ణమ్మ దిగువన సముద్రంలో కలుస్తుంది.

కోటిలింగ హరిహర మహాక్షేత్రం



ముక్త్యాల వద్ద కోటి లింగాల క్షేత్రం

ముక్త్యాల క్షేత్రంలో 2006లో కంచికచర్ల మాజీ సర్పంచ్ స్వర్గీయ గద్దె ప్రసాద్-పావని దంపతుల ఆధ్వర్యంలో కోటిలింగ హరిహర మహాక్షేత్రాన్ని నిర్మించారు. శివకేశవులకు భేదం లేదని చాటి చెప్పే విధంగా పంచముఖ అమృతలింగేశ్వరస్వామితోపాటు వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మించారు. నాలుగు ద్వారాలు, నాలుగు ధ్వజస్తంభాలు, విశాలమైన ముఖమండపంతో 108 ఉప ఆలయాలతో నిర్మించిన ఈ దేవాలయంలో భక్తులు స్వయంగా శివలింగ ప్రతిష్ఠ చేసుకునే అవకాశం ఉంది.

పరిటాల ఆంజనేయస్వామి

ఆసియా ఖండంలోనే అతి ఎత్తైన దివ్యసుందర అభయ వీర హనుమాన్ విగ్రహం కృష్ణా తీరంలోని పరిటాల వద్ద ఉంది. కంచికచర్ల మండలం పరిటాల- దొనబండ గ్రామాల మధ్య జాతీయ రహదారి పక్కన శ్రీరామ పాద క్షేత్రంలో రెండు దశాబ్దాల క్రితం అతి ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. విగ్రహం పొడవు 150 అడుగులు.(పీఠం పొడవు 15 అడుగులు, విగ్రహం పొడవు 135 అడుగులు). విగ్రహాన్ని చూస్తున్నప్పుడు మేఘాలు కదులుతున్నపుడు ఆంజనేయస్వామి కదులుతున్నాడన్న అనుభూతి కలుగుతుంది. ఇక్కడ నిరంతరం హనుమాన్ చాలీసా పారాయణం జరుగుతుంది. ఇలా ఏ క్షేత్రంలోనూ జరుగదు.

కంచికచర్ల శివసాయి క్షేత్రం



కంచికచర్ల సర్పంచ్ స్వర్గీయ గద్దె ప్రసాద్, పావని దంపతులు 2004లో బైపాస్ రోడ్డులో శివసాయి క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్షేత్రంలో శివాలయం ప్రత్యేక ఆకర్షణ. గణేశ, పార్వతీ సహిత అష్టోత్తర శత లింగాత్మక మహా శివలింగం ఇక్కడ తప్ప మరే క్షేత్రంలో లేదని అంటున్నారు. దీనికి తోడు క్షేత్రం ముందు భాగంలో నిర్మించిన శివలింగాకారం కట్టడం నుంచి భక్తులు క్షేత్రం లోపలకి వెళ్లాల్సి ఉంటుంది. ఇక్కడ అయ్యప్పస్వామి, షిరిడి సాయి బాబా, పంచముఖ హనుమాన్, జ్ఞాన సరస్వతి, నాగేంద్ర, వీరభద్ర, కాలభైరవ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. ఇంకా చిల్లకల్లు సమీపంలో తిరుమలగిరి వేంకటేశ్వరస్వామి దేవాలయం, నందిగామ మునేటి అవతల పల్లగిరి గట్టుపై గల త్రిశక్తి పీఠంతో పాటుగా పలు దేవాలయాలు చూడదగినవి ఉన్నాయి.



వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయం

దక్షిణాది రాష్ట్రాల్లో వేదాద్రి యోగానంద లక్ష్మీనృసింహస్వామి ఆలయం పంచ నరసింహక్షేత్రంగా వెలుగొందుతోంది. వేదాలు కొండల రూపంలో అవతరించడంతో దీనికి వేదాద్రి అని పేరు వచ్చిందని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఈ క్షేత్రంలో స్వామి ఐదు రూపాల్లో భక్తులకు దర్శనమిస్తుంటారు. వేదాద్రి కొండపై వెలసిన జ్వాలా నరసింహుడు స్వయంవ్యక్తంగా, కృష్ణానది గర్భంలో కొలువైన సాల గ్రామ నరసింహుడు బ్రహ్మ ప్రతిష్ఠగా, గరుడాచలం గుహలో కొలువైన వీర నరసింహుడు గరుడ ప్రతిష్ఠగా, ఆలయంలో కొలువైన యోగానంద నరసింహుడు రుష్య శృంగ మహాముని ప్రతిష్ఠగా, దేవాలయంలో లక్ష్మీ నరసింహుడు మానవ ప్రతిష్ఠగా పురాణ ఇతిహాసాల ద్వారా తెలుస్తుంది.

పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయం



పెనుగంచిప్రోలులో పవిత్ర మునేటి తీరాన గోపయ్య సమేత, తిరుపతమ్మ పుణ్యక్షేత్రం ఉంది. తిరుపతమ్మ భర్త గోపయ్య గోవులను మేపటానికి ఉత్తరారణ్యానికి వెళ్లగా, పెద్దపులి చంపేసింది. భర్త చనిపోయాడని కల ద్వారా తిరుపతమ్మకు తెలిసింది. భర్త వియోగాన్ని తట్టుకోలేక యోగాగ్ని ప్రవేశం చేయడానికి సిద్ధపడింది. స్థానిక పెద్దలు అంగీకరించకపోవడంతో ఆమె మహిమలు చూపించి, ఇక్కడే గుడి కట్టాలని చెప్పి, యోగాగ్ని ప్రవేశం చేసింది. విశిష్ట ఆచార సంప్రదాయాలతో అనునిత్యం అశేష భక్తులతో పూజలందుకుంటూ ఈ క్షేత్రం మరో కలియుగ వైకుంఠమై విరాజిల్లుతోంది. ఏటా మాఘ శుద్ధ పౌర్ణమి నుంచి ఐదు రోజులు పెద్ద తిరునాళ్లు, అమ్మవారి కల్యాణం కనులపండుగగా నిర్వహిస్తారు. పాల్గుణ శుద్ధ పౌర్ణమి నుంచి ఐదు రోజుల పాటు చిన తిరునాళ్లు జరుగుతాయి.

కూటమి ప్రభుత్వమైనా టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలి

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో విజయవాడ నుంచి గుంటూరు జిల్లా అమరావతి మీదుగా ముక్త్యాల వరకు ఏడాది పొడవునా ప్రత్యేకంగా బోట్లు నడపాలని నిర్ణయించారు. దీంతో పర్యాటక రంగం అభివృద్ధి చెంది, ఈ ప్రాంతాలు అభివృద్ధి చెందటానికి దోహదపడుతుందని, రాజధానికి అవసరమైన సిమెంట్, కంకర ఇతర ముడిపదార్థాల రవాణాకు ఉపయోగపడుతుందని భావించారు. విజయవాడ, అమరావతి, ముక్త్యాల వద్ద ప్రత్యేకంగా జెట్టీలు నిర్మించాలని ప్రతిపాదించారు. వేసవిలోనూ నదిలో బోటు తిరిగేలా తగినంత నీరు ఉండేలా అప్పట్లో డ్రెడ్జర్‌తో కొంతమేర పూడిక తీయించారు. వైసీపీ ప్రభుత్వమొచ్చాక ఈ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వమైనా ఈ ప్రాంతాన్ని టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.



మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ, సీపీఎం నాయకులు

ఏజే కళాశాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

మచిలీపట్నం, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): వందేళ్లకు పైగా ఎందరో విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దిన మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాల(ఏజే కళాశాల)ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి అమరావతిలోని సచివాలయంలో గురువారం మంత్రి కొల్లు రవీంద్ర, సీపీఎం నాయకుడు కొడాలిశర్మ, శశిధర్, ఐ.దిలీప్‌కుమార్ వినతిపత్రం అందించారు. గత ఏడాది అక్టోబరు 2న మచిలీపట్నానికి ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చినపుడు ఏజే కళాశాలను ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటుందని హామీ ఇచ్చారని మంత్రి రామనారాయణరెడ్డికి తెలిపారు. 1910లో హోమ్‌రూల్ ఉద్యమస్ఫూర్తితో కళాశాలను స్థాపించారని, స్వాతంత్ర్య ఉద్యమం నడపడంలోనూ ప్రముఖపాత్ర పోషించిందని వివరించారు. రెండుసార్లు మహాత్మాగాంధీ కళాశాలను సందర్శించారని, జాతీయపతాక రూపశిల్పి పింగళి వెంకయ్య ఈ కళాశాలలోనే పనిచేశారని తెలిపారు. కాలక్రమంలో ఉనికిని కోల్పోయి, ప్రైవేటు సంస్థగా మారిందని, ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నడపాలని కోరారు.



దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

కనకదుర్గమ్మకు రూ.2.28 కోట్ల కానుకలు

ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మకు హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను గురువారం మహామండపం ఆరో అంతస్థులో లెక్కించారు. ఈ ఏడాది జనవరి 21 నుంచి ఈనెల 5వరకు 16 రోజులకు నగదు రూ.2,28,81,128, బంగారం 328 గ్రాములు, వెండి 3 కిలోల 480 గ్రాములు, విదేశీ కరెన్సీ 158 యూఎస్ఏ డాలర్లు, 5 సౌదీ రియాల్స్, 130 యూఏఈ దిర్హమ్స్, 115 కెనడా డాలర్లు, 55 సింగపూర్ డాలర్లు, 65 ఇంగ్లండ్ పౌండ్లు, ఒక ఖతర్ రియాల్, 2000 ఒమన్ బైసాలు, ఒక రియాల్, 30.5 కువైట్ దీనార్లు, ఆన్‌లైన్ ద్వారా రూ.78,333 కానుకల రూపేణా సమకూరింది. ఆలయ ఈవో కె.రామచంద్రమోహన్, డిప్యూటీ ఈవో రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం..దైన్యం

(5వ పేజీ తరువాయి)

రైతుల్లో ఆశ. నగదు ఎక్కడికిపోదనే నమ్మకం. ఈ నేపథ్యంలో రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యం విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు.

టార్గెట్ పెంచుతారా!

జిల్లాలో 5.80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటివరకు 5.24 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పౌరసరఫరాలశాఖ అధికారులు చెబుతున్నారు. ఇంకా 56 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లుగా చూపితే, అప్పుడు మిల్లులకు టార్గెట్ పెంచే అవకాశాలు ఉండవచ్చని అధికారులు సూచనప్రాయంగా పేర్కొంటున్నారు.

10న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

- సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం
- అధికారులతో సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): 'జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 10వ తేదీన నిర్వహించే ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని అధికారులంతా సమష్టిగా పనిచేసి విజయవంతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేటు పాఠశాలలు, విద్యాసంస్థల్లోను కార్యక్రమం తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలి. కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ విద్యార్థులకు నులి పురుగుల మాత్రలను ఉచితంగా పంపిణీ చేయాలి.' అని అధికారులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ వాల్‌పోస్టర్, కరపత్రాలను వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి ఆయన ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల జిల్లాస్థాయి అధికారులతో నేరుగా, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. 'ఈనెల 10న 1-19 ఏళ్ల వయస్సు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరుగుతుంది. తమ పిల్లలు మాత్రలు తీసుకునేలా తల్లిదండ్రులు చూడాలి. 1-2 ఏళ్ల చిన్నారులకు సగం మాత్ర(200 మి.గ్రా), ఆపైన 19 ఏళ్ల వరకు ఒక మాత్ర (400 మి.గ్రా) ఇవ్వాలి. ఆల్బెండజోల్ సురక్షితమైన మాత్ర. బాగా చప్పరించి, శుభ్రమైన తాగునీటితో మింగాలి. ఈనెల 10న మాత్రలు తీసుకోకుండా మిగిలిపోయిన వారికి 17న మాత్రలు ఇస్తాం.' అని కలెక్టర్ వివరించారు. మాత్రల పంపిణీ అనంతరం చేతుల శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. డీఎంహెచ్‌వో ఎం.సుహాసిని, జడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డీసీహెచ్ఎస్ బీసీకే నాయక్, డీపీవో పి.లావణ్యకుమారి, డీఈవో యూవీ సుబ్బారావు, ఐసీడీఎస్ పీడీ డి.శ్రీలక్ష్మి, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అధికారి, ప్రోగ్రాం ఇన్‌చార్జి డాక్టర్ మాధవినాయుడు పాల్గొన్నారు.



జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పేదరికాన్ని నిర్మూలనకు కృషి చేద్దాం

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ విజయానంద్

ఎన్టీఆర్ కలెక్టరేట్: పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు అందరం పనిచేద్దామని కలెక్టర్లు, వివిధ శాఖ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ దిశానిర్దేశం చేశారు. శూన్య పేదరికం, పీ-4 విధానం తదితరాలపై కలెక్టర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియా కాన్ఫరెన్సు (వీసీ) నిర్వహించారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వ ప్రణాళికలను ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి, అందరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉద్దేశించిన పీ-4 పాలసీపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ, సీపీవో వై.శ్రీలత, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీకుమార్, డీపీవో పి.లావణ్యకుమారి, వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, పదిమందికి ఉపాధి కల్పించే లక్ష్యంతో అడుగులు వేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. గొల్లపూడిలోని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం నిర్వహించిన స్వయం సహాయక బృందాల జిల్లా సమాఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పేదరికాన్ని రూపుమాపేందుకు, మహిళలను ఆర్థికసాధికారత దిశగా నడిపించి వారు స్వయం సమృద్ధిని సాధించేందుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ కృషి చేస్తోందన్నారు. గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి కల్పించేలా స్వయం సహాయక సంఘాల మండల, జిల్లా సమాఖ్య సభ్యులకు చేతివృత్తుల్లో శిక్షణ, తయారుచేసిన ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తున్నామన్నారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్టాండప్ ఇండియా పథకాలను ఉపయోగించుకుని, ఆసక్తి ఉన్న యూనిట్లను ఏర్పాటు చేసి క్రమశిక్షణతో వ్యాపారం చేసి, ఆర్థికంగా ఎదగాలని ఆయన సూచించారు. ఈ ఏడాది 10 వేల యూనిట్ల ఏర్పాటు దిశగా అడుగులేస్తున్నామని, వీటిలో 5 వేల యూనిట్లు సెర్ప్-డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. బ్యాంకు రుణాలు పొందడం, వ్యాపారాలను విజయవంతంగా నిర్వహించడంపై శిక్షణ తీసుకుని, పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మహిళా శక్తిని నిరూపించుకోవాలని కలెక్టర్ సూచించారు. డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్ప, ఎన్ఐఆర్‌డీ ప్రతినిధి మురళి, సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

క్రెబ్స్ నుంచి వచ్చిన రసాయనాలే..

- కంపెనీ లాగ్ రిజిస్టర్‌లో నమోదైన ట్యాంకర్ నెంబర్
- రికార్డులను పరిశీలించిన వైజాగ్ పీసీబీ అధికారులు
- ఘటనపై పీసీబీ ఉన్నతాధికారుల సీరియస్
- ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక సమావేశం

(ఆంధ్రజ్యోతి-విజయవాడ): జక్కంపూడి శివారులోని ఖాళీ స్థలాల్లో పారబోసిన రసాయన వ్యర్థాల మూలలను కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కనుగొన్నారు. ట్యాంకర్ డ్రైవర్ వద్ద లభించిన కాగితాల్లో ఉన్నట్టుగానే విశాఖ జిల్లాలోని క్రెబ్స్ బయోటెక్ కంపెనీ నుంచి ఈ వ్యర్థాలు నగరానికి వచ్చినట్టు గుర్తించారు. ట్యాంకర్ లారీ ఏపీ02 టీటీ 6606 నెంబరుతో, ట్యాంకర్‌పై మాత్రం యజమాని కె.రమణారెడ్డి అని, రిజిస్ట్రేషన్ నెంబరు ఏపీ21 టీవై 3499 అని ఉన్న విషయం తెలిసిందే. ఈ సమాచారాన్ని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు విశాఖ జిల్లా అధికారులకు పంపారు. వారు క్రెబ్స్ కంపెనీలో రికార్డులను పరిశీలించగా, ఈ లారీ ట్యాంకర్ అక్కడి నుంచి వ్యర్థాలతో బయల్దేరినట్టు స్పష్టంగా ఉంది. ఇదే విషయాన్ని అధికారులు పీసీబీ ఉన్నతాధికారులకు తెలియజేశారు. దీనిపై విజయవాడలోని పీసీబీ ప్రధాన కార్యాలయంలో గురువారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. వ్యర్థాలను పారబోసిన విషయాన్ని తీవ్రంగా పరిగణించి అసలు దోషులను బయటకు లాగాలని అధికారులు ఆదేశించారు.

ఆన్‌లైన్‌లో ఎందుకు నమోదు కాలేదు?

కర్మాగారాన్ని ఏర్పాటు చేసినప్పుడు సంబంధిత వ్యక్తులు కాలుష్య నియంత్రణ మండలి నుంచి అనుమతి తీసుకోవాలి. ఈ కర్మాగారం నుంచి ఏ స్థాయిలో వ్యర్థాలు విడుదలవుతాయో పీసీబీకి తెలియజేయాలి. దీన్నే మాస్ బ్యాలెన్స్‌గా వ్యవహరిస్తారు. కర్మాగారంలో ఉత్పత్తి ప్రారంభమైన తర్వాత విడుదలయ్యే వ్యర్థాలు ఎంత పరిమాణంలో వచ్చాయి, ఏ నెంబరు కలిగిన ట్యాంకర్‌లో ఎక్కడి పీపీయూ (ప్రీ ప్రాసెసింగ్ యూనిట్)కు పంపుతున్నారో ఏపీ ఎన్విరాన్‌మెంటల్ కార్పొరేషన్ (ఏపీఈఎంసీ) వెబ్‌సైట్‌లో నమోదు చేయాలి. దీన్ని పరిశీలించి ఆన్‌లైన్‌లోనే అనుమతి ఇస్తారు. దీన్ని మ్యానిఫెస్టో ప్రింట్ అవుట్‌గా వ్యవహరిస్తారు. ఈ కాపీని ప్రింట్ తీసుకుని సంబంధిత లారీ డ్రైవర్‌కు ఇవ్వాలి. మ్యానిఫెస్టో తయారుకాగానే పీపీయూకు ఒక మెసేజ్ వెళ్తుంది. కంపెనీ నుంచి లారీ బయల్దేరగానే జీపీఎస్ ద్వారా దాన్ని ట్రాక్ చేస్తారు. ట్యాంకర్ ఎక్కడైనా దారి తప్పితే వెంటనే అధికారులకు అలెర్ట్ మెసేజ్ వెళ్తుంది. ఇంత పగడ్బందీగా ఉన్నప్పుడు జక్కంపూడికి వచ్చిన ట్యాంకర్, వ్యర్థాల వివరాలు ఏపీఈఎంసీలో ఎందుకు నమోదు కాలేదన్నది ప్రశ్నార్థకంగా మారింది. వాస్తవానికి ఈ ట్యాంకర్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని బుకాయించే ప్రయత్నాలను క్రెబ్స్ ప్రతినిధులు చేశారు. లాగ్ పుస్తకాల్లో ట్యాంకర్ నెంబరు ఉండటంతో కిక్కురుమనడం లేదని తెలుస్తోంది. కంప్యూటర్‌లో ఆన్‌లైన్‌లో జనరేట్ కావాల్సిన మ్యానిఫెస్టో కాకుండా, చేతితో రాసిచ్చిన మ్యానిఫెస్టో ఉండటం కూడా అనుమానాలకు కారణం. ఈవిధంగా ఎన్ని ట్యాంకర్లను, ఎన్నాళ్ల నుంచి పంపారన్న దానిపై పీసీబీ అధికారులు కూపీ లాగుతున్నారు.

ఇదే తొలిసారి కాదు

కర్మాగారాల నుంచి వెలువడుతున్న వ్యర్థాలను నిర్మానుష్య ప్రదేశాల్లో పారబోయడం ఇదే తొలిసారి కాదని జిల్లావాసులు చెబుతున్నారు. ఈ తరహా పనులు జగ్గయ్యపేట శివారుల్లోను జరిగాయంటున్నారు. రెండేళ్ల క్రితం రసాయన వ్యర్థాలను ట్యాంకర్లలో తీసుకొచ్చి బుగ్గమాదారం వద్ద కృష్ణానదిలో వదలడానికి ప్రయత్నించారు. దీన్ని గమనించిన స్థానికులు పట్టుకుని చిల్లకల్లు పోలీసులకు అప్పగించారు. తర్వాత ఆ కేసు నీరుగారిపోయింది. జగ్గయ్యపేట చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల నుంచి వస్తున్న వ్యర్థాలను కొన్ని కంపెనీలు బోరుబావుల్లో వదిలేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని భూముల్లో బోర్ల కోసం వేసిన రంధ్రాలకు నీరు పడకపోవడంతో అలాగే వదిలేశారు. వాటి వద్దకు ట్యాంకర్లను తీసుకొచ్చి పైపుల ద్వారా ఈ రంధ్రాల్లోకి వ్యర్థాలను వదిలిన దాఖలాలున్నాయి. వ్యర్థాలను డంప్ చేసే ప్రక్రియకు ఇకనైనా అడ్డుకట్ట వేయకపోతే సారవంతమైన భూములకు నష్టం కలుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

కొత్త దారిలో..

(5వ పేజీ తరువాయి)

నుంచి వస్తున్న విజ్ఞప్తులతో ప్రభుత్వం కూడా ఆ దిశగా కొత్త ఆలోచనలు చేస్తోంది.

కొత్త ప్రతిపాదనలు ఇలా..

- ఇన్నర్ రింగ్‌రోడ్డును ఒకేసారి కాకుండా అవసరాలకు అనుగుణంగా దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ముందు విజయవాడ వెస్ట్ బైపాస్ ప్యాకేజీ-4 ముగిసే కాజ దగ్గర నుంచి కృష్ణాజిల్లా కేసరపల్లి వరకు మొదటి దశలో అలైన్‌మెంట్ చేపట్టాలన్న ఆలోచన చేస్తున్నారు. చోడవరం మీదుగా ఉప్పులూరు దిగువ నుంచి కేసరపల్లి వరకు దీని అలైన్‌మెంట్ వస్తుంది. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంగా ఇది ఎన్‌హెచ్-16కు అనుసంధానమవుతుంది.
- కేసరపల్లి నుంచి కొండపావులూరు మీదుగా వెళ్తున్న విజయవాడ వెస్ట్ బైపాస్‌కు ఇన్నర్‌ను అనుసంధానించాలన్న ఆలోచన చేస్తున్నారు. ఇలాచేస్తే ఇన్నర్ రింగ్‌రోడ్డు నిర్మాణం పూర్తయిపోయినట్టే అవుతుంది.
- రాజధాని అమరావతిలోని ప్రధాన రోడ్లన్నింటినీ ఇన్నర్ రింగ్‌రోడ్డుకు అనుసంధానం కావాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని కాజ దగ్గర నుంచి రాజధాని ప్రధాన రహదారులను అనుసంధానం చేస్తూ ఇబ్రహీంపట్నం రింగ్‌రోడ్డుకు కలపాలన్న ఆలోచన కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇన్నర్ ఎన్‌హెచ్-30 మీదుగా ముందుకు సాగుతూ కొండపల్లి దాటాక కుడివైపునకు తిరుగుతుంది. అనువైన చోట విజయవాడ వెస్ట్ బైపాస్‌కు అనుసంధానమవుతుంది.

తక్కువ వ్యయంతో..

ఈ మార్పుల వల్ల ఇన్నర్ రింగ్‌రోడ్డుకు చాలా తక్కువ వ్యయమవుతుంది. టన్నెల్స్ నిర్మించే పరిస్థితి ఉండదు. ఖర్చు కూడా గణనీయంగా తగ్గుతుంది. భూ సేకరణ ఇబ్బందులు కూడా తగ్గుతాయి. గుంటూరు జిల్లావారికి విజయవాడ ఎయిర్‌పోర్టుకు తేలికైన మార్గం ఏర్పడుతుంది. రింగ్‌రోడ్డును ఈ విధంగా మార్చటం వల్ల అన్ని ప్రధాన జాతీయ రహదారులు అనుసంధానమవుతాయి. విజయవాడ వెస్ట్ బైపాస్, ఎన్‌హెచ్-16, 65, 30, ఖమ్మం-విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ వంటి అనేక రహదారులు కూడా కలుస్తాయి. ఈ మార్పులపై విస్తృత అధ్యయనం చేస్తున్నారు. ఇలా చేస్తే విజయవాడ ఈస్ట్ బైపాస్ కొరతను తీర్చవచ్చు.

చోడవరం వద్ద డ్యామ్ ఏర్పాటుకు ఆలోచన

చోడవరం వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మించాలన్నది ఎప్పటినుంచో ఉన్న ప్రతిపాదన. కానీ, కార్యరూపం దాల్చలేదు. విజయవాడ ఈస్ట్ బైపాస్ రద్దు కావటంతో ఇన్నర్ రింగ్‌రోడ్డు వంతెన చోడవరం వద్ద కృష్ణానదిపై నిర్మించాలి. దీంతో అక్కడ వంతెన కంటే డ్యామ్ తరహాలో బ్రిడ్జిని నిర్మించటం సముచితమనే విజ్ఞప్తులు వస్తున్నాయి. ఈ అంశాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. చోడవరం వద్ద సాధారణ వంతెనను నిర్మించి, మళ్లీ ఇక్కడ బ్రిడ్జిని నిర్మించటం కంటే రెంటినీ ఒకటిగా నిర్మిస్తేనే ఖర్చు తగ్గుతుందన్న ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. ఈ ఆలోచన కారణంగా చోడవరం దగ్గర డ్యామ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ఈ డ్యామ్ ఏర్పాటు చేస్తే ప్రకాశం బ్యారేజీ నుంచి చోడవరం వరకు కృష్ణానదిలో నిండుగా నీరు నిల్వ ఉంచుకునే అవకాశం కలుగుతుంది. పద్మావతి ఘాట్ నుంచి యనమలకుదురు వరకు కృష్ణానది రీటైనింగ్ వాల్ ఉంది. కాబట్టి విజయవాడ నగరానికి వరద సమస్య కూడా ఉండదు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125,134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 480

తిరుపతమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం 11న

గన్నవరం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పాత గన్నవరంలోని లక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో ఈ నెల 11న అమ్మవారి వార్షిక కల్యాణ మహోత్సవ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు గురువారం స్థానిక అమ్మవారి ఆలయంలో కమిటీ సభ్యులతో కలసి శ్రీలక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి కల్యాణ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. కమిటీ సభ్యులు జాస్తి ఫణిశేఖర్, చిమట శ్రీనివాసరావు, మోదుగుమూడి వేణుగోపాలరావు, జాస్తి శ్రీనివాసరావు, పోట్ల శివలీల, పి.రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ పోస్టర్ ఆవిష్కరిస్తున్న జాస్తి శ్రీధర్, కమిటీ సభ్యులు

మల్లికార్జునస్వామికి పాలాభిషేకం

హనుమాన్‌జంక్షన్: మడిచర్లలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించనున్న విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా గురువారం స్వామికి అర్చకులు బాలసుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో స్వామికి 500 లీటర్ల పాలతో అభిషేకం చేశారు.

విద్యార్థులకు బహుమతులు

ఉయ్యూరు: విజయవాడ పీబీ సిద్దార్థ డిగ్రీ కళాశాల నిర్వహించిన కెమిస్ట్రీ ఫెస్ట్-2025లో ఏజీఅండ్ ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థులు బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్ తెలిపారు. విజేతలను ప్రిన్సిపాల్ అభినందించారు.

ఆలపాటిని అఖండ మెజారిటీతో గెలిపించాలి

● కోటా వీరబాబు

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అంత్యంత ప్రతిష్టాకరంగా మార్చి 27న జరగనున్న కృష్ణా గుంటూరు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను మొదటి ప్రాధాన్యతా ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు తెలిపారు. ఆలపాటి విజయాన్ని కాంక్షిస్తూ బాపులపాడు మండల పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో గురువారం స్థానిక విజయవాడ రోడ్డులో సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర నాయకులు వద్రాణం హరిబాబు, సాగర్ ఎడమ కాలువ వీసీ వైస్‌చైర్మన్ ఆళ్ల గోపాలకృష్ణ, రైతు నాయకులు వేములపల్లి శ్రీనివాసరావు, వేగిరెడ్డి పాపారావు తదితరులు ప్రసంగించారు. సమావేశంలో టీడీపీ జంక్షన్ పట్టణ అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న టీడీపీ నేతలు

కంకిపాడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): కూటమి బలపర్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ అగ్రి కార్పొరేషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో బూత్ కమిటీ, టీడీపీ నాయకులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి బలపర్చిన అభ్యర్థి రాజేంద్ర ప్రసాద్ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బర్వర్ జువ్వాది రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు సుదిమళ్ల రవీంద్ర, గొంది శ్రీనివాస ప్రసాద్, కుర్రా నరేంద్ర, చలవాది రాజ, రమేష్ పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

కంకిపాడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రులు మందలించారని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘనటన కోలవెన్ను గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం మండలంలోని కోలవెన్ను గ్రామం క్రిస్టియన్ పేటకు చెందిన మనోజ్ (17) 10వ తరగతి ఫైల్ అయి ఇంటి వద్దనే ఉంటున్నాడు. చదువు మానేసి ఏ పని చేయకుండా స్నేహితులతో తిరుగుతున్నాడని ఇంట్లో తల్లిదండ్రులు మనోజ్‌ను మందలించారు. దీంతో మనస్తాపానికి గురైన మనోజ్ ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనోజ్ మృతదేహాన్ని ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై డి. సందీప్ తెలిపారు.

రైస్ మిల్లు, చౌక దుఖాణాలు తనిఖీ చేసిన ఆర్డీవో

ఉయ్యూరు: ఉయ్యూరులో ఆర్‌ఆర్ ట్రేడర్స్ రైస్‌మిల్లును ఆర్డీఓ హేలా షారోన్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం సేకరించిన వివరాలు, ప్రభుత్వానికి సరఫరా చేసిన బియ్యం తదితర వివరాల రికార్డులు తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు.

క్షుద్రపూజలు చేసి చంపేస్తామని బెదిరించే ముఠా అరెస్ట్

ఉయ్యూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : క్షుద్ర పూజలు చేసి మీకు గిట్టని వారు, మీప్రత్యర్థులను చంపుతామని మోసం చేసి భయపెట్టే ముగ్గురు వ్యక్తుల ముఠాను ఉయ్యూరు రూరల్ పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు కంకిపాడు సీఐ జె మురళీకృష్ణ తెలిపారు. రూరల్ పోలీసు స్టేషన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ముగ్గురు నిందితులను ప్రవేశపెట్టారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం చినఓగిరాల గ్రామానికి చెందిన పాలడుగు శివజ్యోతి 2021లో వైసీపీ తరపున గ్రామసర్పంచ్‌గా పోటీచేసి టీడీపీ అభ్యర్థిని చేతిలో పరాజయం పొందింది. రాజకీయంగా తనకు ఎదురువస్తున్నారనే కక్షతో క్షుద్రపూజల ద్వారా తనతో పాటు మరికొందరిని అడ్డుతొలగించుకోవాలని కుట్రపన్ని కొందరితో క్షుద్రపూజలు చేయించిదని మండల టీడీపీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమేర జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, గన్నవరం డీఎస్పీ సీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో తన నిర్దేశకత్వంలో ఎస్సై సురేశ్‌బాబు,సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేశారు. యనమలకుదురుకు చెందిన లంకే మణికంఠ, పెనమలూరు పాత ఎస్సీ కాలనీకి చెందిన జంపన విజయ్‌కుమార్, చినఓగిరాలకు చెందిన చిట్టినేని హరనాథ్‌బాబును అరెస్ట్ చేసి వారి వద్దనుంచి క్షుద్రపూజలకు ఉపయోగించే రెండు చెక్క బొమ్మలు, సులేమాని రాయి, స్వాధీనపరచుకున్నట్లు తెలిపారు. పాలడుగు శివజ్యోతి పరారీలో ఉన్నట్లు తెలిపారు.



మాట్లాడుతున్న సీఐ మురళీకృష్ణ, ఎస్సై సురేశ్‌బాబ

ఏఐ అటానమస్ హాకథాన్ 2025 ప్రారంభం

పెనమలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సిద్ధార్థ జనరల్ అండ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ 50ఏళ్ల స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఏఐ అటానమస్ హాకథాన్ 2025 కార్యక్రమం గురువారం ఉత్సాహభరితంగా ప్రారంభమయింది. ఈ సందర్భంగా వీసీ డాక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృత్రిమ మేథ ఆధారిత పరిష్కారాలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌ను ఎలా మార్చగలవో వివరించారు. విద్యార్థులు ఏఐ నేర్చుకోవడం, పరిశోధన చేయడం, అభివృద్ధి చేయడం ద్వారా స్మార్ట్ గవర్నెన్స్, హెల్త్ కేర్, స్మార్ట్ సిటీస్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, వ్యవసాయ అన్వయాలు వంటి అనేక విభాగాల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను రూపొందించారు. కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు ఎం.రాజయ్య, కార్యదర్శి లక్ష్మణరావు, ప్రో వీసీ డాక్టర్ ఏవీ రత్నప్రసాద్, కన్వీనర్ డాక్టర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కృత్రిమ మేథ గురించి వివరిస్తున్న విద్యార్థులు

తొలగిన శ్రీకృష్ణదేవాలయ రహదారికి అడ్డంకులు



ఎమ్మెల్యే యార్లగడ్డకు కృతజ్ఞతలు తెలుపుతున్న నేతలు

ప్రసాదంపాడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో శ్రీ కృష్ణదేవాలయానికి రహదారి అడ్డంకులు తొలగాయని, ఆయన కృషితోనే సాధ్యమైందని రామవరప్పాడు టీడీపీ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ కొల్లా ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఇరిగేషన్ స్థలం నుంచి శ్రీ కృష్ణ దేవాలయానికి వెళ్లే దారిని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఇరిగేషన్ స్థలం ఆక్రమణకు గురైందన్నారు. ఈ స్థలం నుంచి శ్రీకృష్ణదేవాలయానికే కాకుండా సుమారు 20 వేల మందికి రహదారి ఏర్పడిందని తెలిపారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితోనే గ్రావెల్ రహదారి నిర్మించుకుంటున్నామని, ఎలక్షన్ కోడ్ తొలగిన వెంటనే తారు రోడ్డు నిర్మాణం చేపడతామని వెల్లడించారు. కార్యక్రమంలో కొల్లిపల్లి సాయి రామరాజు, అద్దెపల్లి సాంబు, కొండ, రవి, పాల్గొన్నారు.

గుండెపోటుకు ఇంజెక్షన్ ఉంది : శారమ్మ



మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ శారమ్మ

గన్నవరం, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరిని గుండె సంబంధిత వ్యాధులు ఆందోళనకు గురి చేస్తున్నాయని సూపరింటెండెంట్ డాక్టర్ శారమ్మ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గుండె సంబంధిత వైద్య సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శారమ్మ మాట్లాడుతూ అకస్మాత్తుగా గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంటలోనే అత్యవసర ఇంజెక్షన్ ఇస్తే రోగి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. అయితే అది కాస్త ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అయినప్పటికి గుండె నొప్పి రోగులకు మేలు చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రూ.42వేలు విలువ చేసే ఇంజెక్షన్‌ను అవసరమైన రోగులకు సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అందజేస్తున్నట్లు డాక్టర్ శారమ్మ తెలిపారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కంకిపాడు: గుండె నొప్పి నిర్ధారణ అయిన గంటలో వేయాల్సిన టెనిక్ ప్లేస్ ఇంజక్షన్ ఇప్పుడు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ)లో రోగులకు అందుబాటులో ఉందని వైద్యాధికారి డాక్టర్ ఇబ్రహీం అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో గురువారం హృదయ రక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.

బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల నష్ట పరిహారం

కంకిపాడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఈ సంస్థ సహకారంతో రూ. 5 లక్షల నష్ట పరిహారం అందించింది. వివరాల్లోకి వెళ్తే గత ఏడాది ఆగస్టు 15న కంకిపాడు మండలం పునాదిపాడు గ్రామానికి చెందిన వీర్ల మల్లిఖార్జున స్వామి పొలంలో విద్యుత్ మోటారు మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. సామాజిక కార్యకర్త జంపన శ్రీనివాస గౌడ్ ఈ సంస్థ ద్వారా బాధిత కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలంటూ ఫిర్యాదు చేశారు. మృతుని భార్య బాలవర్ధినికి నష్ట పరిహారం రూ. 5 లక్షలు చెల్లించాలంటూ ఉప లోకాయుక్త పి రజని ఏపీ సీపీడీసీఎల్ జనరల్ మేనేజర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ఏషియన్ షూటింగ్ బాల్‌లో శ్రీచైతన్య విద్యార్థినికి గోల్డ్

పెనమలూరు, ఫిబ్రవరి6 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో జరిగిన రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో తాడిగడప శ్రీచైతన్య(సరస్వతీ సౌథమ్) కళాశాల ప్రథమ సవత్సరం విద్యార్థిని పిట్టు అనురాధకు జాతీయ స్థాయిలో బంగారు పతకం వచ్చినట్లు కళాశాల ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ తెలిపారు. విజేతను గుంటూరు ఎగ్జిక్యూటివ్ డీన్ హరిబాబు, ఏజీఎం శ్రీనివాసరావు, డీన్ కే శ్రీనివాసరావు, ఏవో శ్రీకాంత్ తదితరులు అభినందించారు.

చెస్‌లో వీరవల్లి విద్యార్థి ప్రతిభ

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): బాలుర సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో వీరవల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థి కె.జస్వంత్‌కుమార్(9వ తరగతి)ద్వితీయ స్థానం సాధించినట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం పి. నిర్మల తెలిపారు. పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో గ్రామ టీడీపీ నాయకులు గుండపనేని ఉమావరప్రసాద్ విద్యార్థిని అభినందించి వెయ్యి రూపాయలు నగదు బహుమతిని అందించారు. వి. లక్ష్మణ్, టీడీపీ నాయకులు మండాది రవీంద్ర, అజయ్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రావతి భావనా ఋషి కల్యాణ మహోత్సవం

కంకిపాడు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఉప్పలూరు గ్రామంలో ఉన్న శ్రీ భద్రావతి కల్యాణ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత, అంతర్జాతీయ గాయకుడు దామోదర గణపతిరావు తన బృందంతో పాల్గొని జానపత గీతాలను ఆలపించారు. గణపతి రావును ఆలయ కమిటీ సభ్యులు అమరలింగేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

మా ఇంట్లో పెండ్లికి రండి

● భువనేశ్వరికి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ దంపతులు ఆహ్వానం

పెనమలూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న తన కుమారుడు బోడె వెంకట్రామ్ వివాహానికి ఆహ్వానం పలుకుతూ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి వివాహ ఆహ్వానపత్రికను పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, ఆయన సతీమణి బోడె హేమ చౌదరి అందజేశారు. తమ కుమారుని వివాహానికి హాజరై ఆశీర్వదించాలని కోరారు. కుమార్తె వైష్ణవి ఉన్నారు.

వీరమ్మ తిరునాళ్లకు వైవీబీకి ఆహ్వానం

ఉయ్యూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఉయ్యూరు ప్రజల ఇలవేల్పు వీరమ్మతల్లి తిరునాళ్లలో వచ్చే భక్తులకు ఏవిధ మైన ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం నుంచి ప్రారంభం కానున్న వీరమ్మతల్లి తిరునాళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని ఆలయ కమిటీ గురువారం రాజేంద్రప్రసాద్‌ను కలసి ఆహ్వానించింది. కమిటీ చైర్మన్ పారుపూడి ప్రసాద్, పారుపూడి సుబ్బారావు, వెంకటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, శివకృష్ణ ,గంగాధర్‌రావు తదితర కమిటీ సభ్యులు, టీడీపీ నాయకుడు పామర్తి శివ రాజేంద్రప్రసాద్‌ను కలసి ఆహ్వానించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ఉంగుటూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : వివిధ పనుల నిమిత్తం నిత్యం రోడ్లపై బైక్‌లు, కార్లలో ప్రయాణాలు చేసే వాహనచోదకులు రోడ్డు భద్రతా నియమాలు విధిగా పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలని ఆత్కూరు, ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు సీహెచ్ సురేష్, యు.గోవిందు అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సలను పురస్కరించుకుని మండలంలోని ఆత్కూరు, ఉంగుటూరు సెంటర్లలో వాహనాల తనిఖీ చేపట్టారు. హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైక్‌లు నడుపుతున్న వాహనదారులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. మార్చి ఒకటి నుంచి అమలులోకి రాబోతున్న కొత్త మోటారువాహన చట్టంలోని నిబంధనల ప్రకారం రహదారి భద్రతా నియమాల ఉల్లంఘనలకు పాల్పడే వాహన చోదకులకు భారీగా జరిమా నాలు విధించనున్నట్లు తెలిపారు. పోలీస్‌సిబ్బంది, పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

ఉయ్యూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల్లో పిల్లల అందరికి నులిపురుగుల నివారణకు మందులు పంపిణీ చేయాలని ఎంపీడీవో జీఎస్‌వీ శేషగిరిరావు అన్నారు. మండలపరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు పంపిణీ చేసే నిమిత్తం ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం నులిపురుగుల నివారణ మాత్రలు అందచేశారు. కార్యాలయ ఏవో ఎల్ శివశంకర్, ఆరోగ్యశాఖ సూపర్‌వైజర్లు కంతేటి శ్రీనివాస్, కొలుసు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోండి : ఆర్డీవో

ఉయ్యూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల తెలివి తేటలు, సృజనాత్మకతకు సైన్స్ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడుతుందని ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలా షారోన్ అన్నారు. ఫ్లోరా ఇంగ్లీషుమీడియం హైస్కూల్‌లో సైన్స్ ప్రదర్శనను గురువారం ఆర్డీవో, డీవైఈవో ఐ పద్మారాణి ప్రారంభించారు. డీవైఈవో పద్మారాణి, ఎంఈవో సుధారాణి మాట్లాడారు. ప్రిన్సిపాల్ బృందాన్ని అభినందించారు.

పోరంకి భవ్య రామాలయానికి విరివిగా విరాళాలు

పెనమలూరు: వందేళ్ల చరిత్ర గల పోరంకి భవ్య రామాలయ నిర్మాణం పూర్తై త్వరలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరుపుకోనున్న సందర్భంలో ఆలయ కార్యక్రమాలకు భక్తులు విరివిగా విరాళాలు సమర్పిస్తున్నారు. గురువారం టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు రూ.1,00,116, రామకోటేశ్వరరావు సతీమణి విమలాదేవి రూ.1,00,017, వెంకటజిలువేశ్వరచార్యులు కుమారులు శేషుబాబు, శ్రీనివాసరావులు రూ.1,00,116, కిలారు రాజా 5లక్షల 11 లను విరాళాలుగా కోదండ రామాలయ కమిటీ సభ్యులకు అందించారు.

లారీని ఢీకొన్న కంటైనర్ .. ఇద్దరు మృతి

ఉంగుటూరు: జాతీయ రహదారిపై ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నాచుగుంట వద్ద గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి చెందారు. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం బుధవారం అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో ఊక లోడు ను దింపి కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు వెళుతుండగా మార్గమధ్యలోని నాచుగుంట వద్ద లారీ బ్రేక్ డౌన్ అయ్యింది. దీంతో లారీని పరిశీలిస్తున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన కంటైనర్ లారీ ఢీకొంది. దీంతో బ్రేక్ డౌన్ లారీ కింద పరిశీలిస్తున్న డ్రైవర్ దోమతోటి దేవ మందిరం(37), గోగులమూడి విజయబాబు(38) మృతి చెందారు. వీరిది కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామం. మరో ఇద్దరు జట్టు కూలీలు గాయపడగా వారిని చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

టెన్త్ విద్యార్థులకు అట్టలు, సామగ్రి పంపిణీ

గన్నవరం: మండలంలోని గొల్లనపల్లి జడ్పీహైస్కూల్‌లో గత పదవ తరగతిలో ఉత్తమ మార్కులు తెచ్చుకున్న ముగ్గురు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు, ప్రస్తుతం పరీక్షలు రాయబోయే 70 మంది విద్యార్థులకు అట్టలు, సామాగ్రి గురువారం పూర్వ విద్యార్థి చిట్టినేని పూర్ణచంద్రరావు అందజేశారు.





తాళ్లాయపాలెం శివాలయానికి శివలింగ ప్రతిమలను తరలిస్తున్న వీరవల్లి షిరిడీ సాయిబాబా మందిరం భక్తులు

తాళ్లాయపాలెంకు 1.12 లక్షల శివలింగ ప్రతిమలు

హనుమాన్‌జంక్షన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అమరావతి సమీపంలోని తాళ్లాయపాలెంలో నిర్మిస్తున్న నూతన శివాలయానికి వీరవల్లి షిరిడీ సాయిబాబా మందిరం భక్తులు లక్షా 12వేల శివ లింగ ప్రతిమలను మేళతాళాల మధ్య వేడుకగా గురువారం తరలించారు. గత నెలలో గ్రామానికి చెందిన శివస్వామి ద్వారా శివాలయం నిర్వాహకులు ప్రతిమలు తయారీకి మట్టిని అందించారు. శివస్వామి నేతృత్వంలో మందిరం కమిటీ సభ్యుడు కోడెబోయిన బాబీ పర్యవేక్షణలో భక్తులు శివలింగ ప్రతిమలను తయారు చేశారు. వాటిని మంగళవాయిద్యాల నడుమ భక్తులు తాళ్లాయపాలెంకు తరలించారు. మందిరం నిర్వాహకులు రావి ఈశ్వరి, తవ్వా ఆదిలక్ష్మి, లంక బేబీ సరోజని, లంక శ్రీలక్ష్మి, తవ్వా మోహిని, యలమంచలి మాధవరావు, తదితర భక్తులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కుల డిప్యూటీ చైర్మన్‌గా రామ్‌ప్రసాద్

విస్సన్నపేట, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వరల్డ్ కన్జ్యూమర్ రైట్స్ రాష్ట్ర కమిటీ నియామకం గురువారం హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ డిప్యూటీ చైర్మన్‌గా నర్సాపురం గ్రామానికి చెందిన పసుపులేటి రామ్‌ప్రసాద్‌ను నియమించారు. అంతర్జాతీయ అధ్యక్షుడు, చైర్మన్ నలమాస శ్రీకాంత్ గౌడ్ నుంచి ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు. వినియోగదార్ల హక్కుల కోసం పోరాటం చేస్తానని ఆయన తెలిపారు.

బాలికలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తుల ఆహ్వానం

ఎన్టీఆర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ జిల్లాలో 6 నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆత్మరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) శిక్షణకు అర్హత, ఆసక్తి గల సంస్థల నుంచి 'రాణీ లక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్' సెల్ఫ్ డిఫెన్స్ నిర్వహణ నిమిత్తం ఫిబ్రవరి 13 నుంచి 28లోపు 20 సెషన్స్ నిర్వహించుకునేందుకు అర్హత గల సంస్థల నుంచి దరఖాస్తులను కోరుతున్నట్టు ఎన్టీఆర్ జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ జి.మహేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను ఫిబ్రవరి 10లోపు అదనపు ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్, సమగ్ర శిక్ష, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ ప్రాంతీయ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆయన కోరారు.

ఆత్మహత్యాయత్నంతో యువకుడు హల్‌చల్

పెద్దవరం (తిరువూరు) ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పెద్దవరం గ్రామంలో పల్లికంటి డేవిడ్ అనే వ్యక్తి గురువారం రాత్రి ఆత్మహత్యయత్నంతో హల్‌చల్ చేశాడు. పురుగుమందు తాగిని వ్యక్తిని చికిత్స నిమిత్తం పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్సనిమిత్తం చేర్పించారు. ఇటీవల సోషల్ మిడియాలో డేవిడ్ ఒక సామాజికవర్గంపై అసభ్యంగా పోస్టింగ్ పెట్టినట్లు ఆరోపిస్తూ ఆ సామాజిక వర్గానికి చెందినవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మూడు రోజుల క్రితం ఫిర్యాదు చేశారు. ఆ పోస్టింగ్ తాను పెట్టలేదని ఎవ్వరో తన పేరుతో ఫెక్ అడ్రసుతో పోస్టింగ్ పెట్టారని, ఆ పోస్టింగ్‌పై ధర్యాప్తు జరిపించాలని కోరుతు డేవిడ్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనలు జరిగిన రెండు రోజుల తదుపరి డేవిడ్ ఆత్మహత్యయత్నంకు పాల్పడటం చర్చినీయంశమైయ్యింది. పట్టణంలోని ఒక ప్రైవేటు వైద్యశాలలో చికిత్స జరుగుతుంది.

ఉల్లంఘనలకు క్వారీలే సాక్ష్యాలు



రొయ్యూరు క్వారీలో నీటి ఊట బయట పడేలా ఇసుకను తవ్వి గుట్టగా పోస్తున్న ఎక్స్‌కవేటర్

- నిబంధనలు ఉల్లంఘించి తవ్వకాలు
- సహకరించిన అధికారులు
- ప్రభుత్వ క్వారీల్లో ముగిసిన గడువు
- ఇక తెరచుకోనున్న ప్రైవేటు క్వారీలు
- సర్వేచేసి హద్దులు వేసిన అధికారులు

తోట్లవల్లూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నార్తువల్లూరు, రొయ్యూరు ప్రభుత్వ క్వారీల్లో ఇసుక తవ్వకాలు అడ్డగోలుగా జరిగాయి. అందుకు ఆ క్వారీలే సజీవ సాక్ష్యాలు. 2 నెలల పాటు ఇసుక తవ్వి స్టాక్ యార్డులకు తోలేందుకు టెండర్ తీసుకున్న కాంట్రాక్టర్లు వాల్టా చట్టం, జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ వంటి నిబంధనలు ఉల్లంఘించి యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరిపినా అధికారులు కిమ్మనకుండా సహకరించారు. జనవరి 28న అర్ధరాత్రి ఆర్డీవో, డీఎస్పీ స్థాయి అధికారులు ఒక్క నార్తువల్లూరు క్వారీని మాత్రమే తనిఖీ చేసి రొయ్యూరు క్వారీకి వెళ్లలేదు. దాంతో అక్కడ క్వారీ కాంట్రాక్టరు ఎలాంటి అదురు బెదురు లేకుండా ఆ ఒక్కరోజు యంత్రాలను ఆపి మరుసటి రోజు నుంచి వాల్టా చట్టానికి విరుద్ధంగా భూగర్భ జలాలు బయటపడేలా తవ్వకాలు జరిపారు. ఈ క్వారీకి తెరవెనుక ముగ్గురు ప్రజాప్రతినిధులు ఉండి కాంట్రాక్టరు చేత ఇసుక తవ్వకాలు జరిపించినట్టు ఆరోపణలున్నాయి. స్టాక్‌యార్డు నుంచి కాకుండా నేరుగా క్వారీలో యంత్రంతో ఇసుక నింపి ఎలాంటి బిల్లులు లేకుండా పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడినట్టు విమర్శలు వచ్చాయి. అధికారులు పూర్తిగా అక్రమాలకు సహకరించారని చెప్పవచ్చు. మండలంలో ప్రభుత్వ ఇసుక క్వారీల గడువు గురువారం సాయంత్రంతో ముగిసిందని తహసీల్దార్ ఎం కుసుమకుమారి తెలిపారు.

ఇక ప్రైవేటు క్వారీలు



ప్రైవేటు క్వారీకి సర్వేచేసి హద్దులు వేసిన అధికారులు

మండలంలో ఇక ప్రైవేటు క్వారీలు తెరచుకోనున్నాయి. రైతుల పట్టా భూములు వరదలకు కోతకు గురై నదీపాయల్లో కలిసి ఇసుక మేటలు వేశాయని, ఆ ఇసుక తీస్తే మళ్లీ పంటలు పండించుకునే అవకాశం లభిస్తుందని ప్రైవేటు క్వారీల మంజూరు లక్ష్యం. ఇలా రైతుల పట్టా భూముల్లో ప్రైవేటు క్వారీలకు సుమారు 30 మంది వరకు దరఖాస్తు చేసినట్టు తెలుస్తోంది. రొయ్యూరు, వల్లూరుపాలెం, నార్తువల్లూరు, దేవరపల్లి, గుర్విందపల్లి, ఐలూరు గ్రామాల్లో ఇప్పటికే అధికారులు ప్రైవేటు క్వారీల కోసం సర్వేలు నిర్వహించి హద్దులు వేశారు. కొన్నిచోట్ల లోపభూయిష్టంగా జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయి. నదీపాయల మధ్యలోనే హద్దులు వేయటం చూస్తే ఇక నదీపాయ ఎక్కడో తెలియకుండా హద్దులు నిర్ణయించారని విమర్శలు వస్తున్నాయి. రెవెన్యూ అధికారులు పట్టా భూములను గుర్తించటం, అక్కడ ఎంత ఇసుక లభ్యత ఉందో మైనింగ్ అధికారులు లెక్కకట్టటం, ఎంత లోతున ఇసుక తీస్తే మళ్లీ పంటలు సాగుచేయవచ్చో వ్యవసాయాధికారి సర్టిఫై చేయటం ఇలా పలుశాఖల అధికారులు నివేదికలు ఇచ్చాక ప్రైవేటు క్వారీకి అనుమతిస్తారు. ఈ ప్రైవేటు క్వారీల విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించాల్సి ఉంది.

సాంకేతిక పరిజ్ఞానంతో కేసును ఛేదించాం

- కృష్ణాజిల్లా ఎస్పీ గంగాధరరావు
- నిందితుల నుంచి 16.9 కిలోల వెండి, బంగారు మంగళ సూత్రం రికవరీ చేసిన పోలీసులు



మీడియా ఎదుట నిందితులను స్వాధీనం చేసుకున్న ఆభరణాలను చూపుతున్న జిల్లా ఎస్పీ గంగాధరరావు, పోలీసు అధికారులు, సిబ్బంది

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ ప్రాంతంలో ఆలయాల్లో చోరీకి పాల్పడిన నిందితులను సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకుని వెండి, బంగారు ఆభరణాలు రికవరీ చేసినట్టు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు తెలిపారు. గురువారం ఎస్పీ చాంబర్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో నిందితులను, రికవరీ చేసిన నగలను ఎస్పీ చూపించారు. నిందితులు మోపిదేవి మండలం పెదప్రోలు మండలానికి చెందిన పీతా బ్రహ్మానందం, గుంటూరుకు చెందిన షేక్ హమీద్‌ను అరెస్టు చేశామని, 4 కేసుల్లో 16.9 కిలోల వెండి ఆభరణాలు, బంగారు మంగళ సూత్రం స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి విలువ రూ.16 లక్షల 5వేల 500 ఉంటుందన్నారు. ఫిబ్రవరి 2న పులిగడ్డ గ్రామంలోని అలువేలు మంగ, రాజ్యలక్ష్మి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో గుడితాళం పగులకొట్టి స్వామివారి వెండి కిరీటం, మకరతోరణం దొంగిలించారు. దీనిపై అగ్నిహోత్రం ధన్వంతరి ఆచార్యులు ఫిర్యాదు చేశారు. అవనిగడ్డ డీఎస్పీ విద్య పర్యవేక్షణలో సీఐ యువకుమార్, ఎస్ఐ శ్రీనివాసరావు, కె.రాజేష్ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి టవర్ ఎనాలసిస్, సీసీ టీవీ ద్వారా నిందితుడిని గుర్తించారు. వారిని గురువారం అరెస్టు చేసి చోరీకి గురైన సొత్తును అవనిగడ్డ మండలం కొత్తపేట సాయిబాబాగుడి, కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామంలో శ్రీమన్నారాయణ స్వామి, మోపిదేవి మండలం టేకుపల్లిలోని బాలపార్వతీ సమేత రామేశ్వర స్వామి గుడిలో చోరీలకు చెందిన నగలను రికవరీ చేశారు. రూ.16.05 లక్షల విలువైన 16.90 కిలోల వెండి వస్తువులు, వెండి కిరీటం, వెండి మకరతోరణం, రూ.3 లక్షల విలువైన 3.18 కిలోల వెండి ఆభరణాలు రికవరీ చేశారు. అలాగే మరో వెండి కిరీటం, 3 వెండి అచ్చులు, మొత్తం 1.5 కిలోల వెండి, కాగా 12 వెండి పాత్రలు, రెండు వెండి ఉద్ధరిణిలు, వెండి గొలుసులు, 3.40 లక్షల విలువైన 3.6 కిలోల వెండిని స్వాధీనం చేసుకున్నారు. కాగా 9 వెండి అచ్చులు, రూ.8.55 లక్షల విలువైన వెండిని స్వాధీనం చేసుకున్నారు. ఈ 4 చోరీ కేసుల్లో మొత్తం 16.9 కిలోల వెండి ఆభరణాలు, బంగారు మంగళ సూత్రాలను నిందితుల నుంచి రికవరీ చేశారు. మోపిదేవి మండలం పెదపోలు గ్రామానికి చెందిన పీతా బ్రహ్మానందం, గుంటూరు కొత్తపేటకు చెందిన షేక్ హమీద్ ఈ దొంగతనాలకు పాల్పడ్డారని, వారిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరుస్తున్నామన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

- అధికారులకు ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆదేశం
- తిరుపతమ్మ అమ్మవారి కల్యాణోత్సవ ఏర్పాట్లు పరిశీలన

పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 11న జరగనున్న తిరుపతమ్మ అమ్మవారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శుభం సోక్వాంత్ ఆదేశించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ఆర్డీవో బాలకృష్ణతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మవారి కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఈవో కిషోర్ కుమార్‌తో పాటు మిగిలిన అధికారులకు ఆదేశాలిచ్చారు. కల్యాణం జరిగే ప్రదేశంతో పాటు మూనేటి అవతల వైపున అమ్మవారి దీక్షాస్వాములకు అన్నదానం ఏర్పాటు చేసే ప్రదేశం వద్ద క్యూలైన్లు, బారికేడ్స్ పటిష్టంగా ఉండేలా ఏర్పాట్లు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఎల్.రమకు ఆదేశాలిచ్చారు. భక్తుల వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని నందిగామ ఏసీపీ తిలక్‌కు సూచించారు. తహసీల్దార్ శాంతిలక్ష్మి, ఎంపీడీవో జి.శ్రీను, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ శుభం సోక్వాంత్

అరుదైన పక్షి



చినగొల్లపాలెం దీవిలో రాబందును పోలి ఉన్న ఓ పక్షిని గ్రామానికి చెందిన యానాది సూర్యరావు ఈ నెల 4న సముద్ర ఒడ్డున ఎగరలేని పరిస్థితిలో దొరికింది. దాన్ని ఇంటికి తీసుకొచ్చి చేరదీశారు. ఈ వార్త అటవీ శాఖ అధికారులకు చేరటంతో వారు గురువారం వచ్చి పక్షిని స్వాధీనం చేసుకున్నారు. దీన్ని విశాఖపట్నంలోని ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. - ఆంధ్రజ్యోతి, కృత్తివెన్ను

యువత చేతిలోనే దేశ భవిష్యత్తు

- ఐపీఎస్ ట్రైనింగ్ అధికారిణి మనీషా రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న డీటీసీ మోహన్

కృష్ణలంక, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): 36వ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మేరీస్ స్టెల్లా కాలేజీలో గురువారం విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఐపీఎస్ ట్రైనింగ్ అధికారిణి మనీషా రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ లత కుమారి, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఏ మోహన్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. డాక్టర్ సిస్టర్ రేఖ డైరెక్టర్ ఎక్స్‌టెన్సిన్ యాక్టివిటీస్ ప్రారంభించారు. ఐపీఎస్ ట్రైనింగ్ అధికారిణి మనీషా రెడ్డి మాట్లాడుతూ నేడు విద్యార్థుల చేతుల్లోనే దేశం పురోగతి ఉందని, విద్యార్థులు నైపుణ్యంతో ముందుకు వెళ్లాలని, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి రోడ్డు ప్రమాదాలకు గురవకూడదన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతంగా ఉంటేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమన్నారు. అసిస్టెంట్ కమిషనర్ లత కుమారి మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం చట్టప్రకారం నేరమని, దీనివల్ల ఏకాగ్రత కోల్పోయి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. డీటీసీ ఎ.మోహన్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ శాతం హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు. ఈ ప్రమాదాలను నివారించాలంటే అది యువతకు మాత్రమే సాధ్యమన్నారు. రోడ్డు రవాణా సంస్థ రీజనల్ మేనేజర్ యేసుదానం మాట్లాడుతూ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వినియోగంతో సురక్షితంగా ప్రయాణం కొనసాగించవచ్చునన్నారు. దిశ పోలీసు ఇన్‌స్పెక్టర్ వాసవి, మున్సిపల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సామ్రాజ్యం, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ ఉష కుమారి, ఇంటర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, అధ్యాపకులు, 500 మంది విద్యార్థినులు, ఆర్టీఏ అధికారులు పాల్గొన్నారు.



హంసవాహనంలో కొలువు తీరిన స్వామి, అమ్మవార్లు



కోనేరులో స్వామివారి తెప్పోత్సవం

కమనీయం సుబ్బారాయుడి తెప్పోత్సవం

మోపిదేవి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా కోనేరు పుష్కరిణిలో నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల విందుగా కొనసాగింది. మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రప్రథమంగా చేపట్టిన తెప్పోత్సవం ఆద్యం తం పుష్కరిణిలో మూడు ప్రదక్షిణలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారు చేసిన తెప్పపై విశేష అలంకరణ గావించిన హంసవాహనంపై

మోపిదేవిలో ప్రప్రథమంగా తెప్పోత్సవం

స్వామి, అమ్మవార్లను ఆశీనులను చేశారు. ఈవో దాసరి శ్రీరామవర ప్రసాదరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చతుర్వేద పండితులు వేద పారాయణం చేస్తుండగా, అర్చక బృందం వేదమంత్రాలతో వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ స్వామివారి తెప్పోత్సవం వైభవంగా కొనసాగింది. అవనిగడ్డ డీఎస్పీ విద్యశ్రీ ఆధ్వర్యంలో ఎలాంటి అసాంఘిక ఘటనలు జరుగకుండా భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు.



ఇరిగేషన్ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన ఇరిగేషన్ అధికారులు

కబ్జాలపై కదలిక

- ఇరిగేషన్ భూముల్లో హెచ్చరిక బోర్డులు
- డ్రోన్లతో టౌన్‌ప్లానింగ్ అధికారులు సర్వే
- కార్పొరేషన్‌కు ఇరిగేషన్ శాఖ లేఖ

అజిత్‌సింగ్‌నగర్, ఫిబ్రవరి 6: అజిత్‌సింగ్ నగర్ సన్‌సిటీ కాలనీలోని ఇరిగేషన్ స్థలాల కబ్జా వ్యవహారంపై ఎట్టకేలకు అధికారుల్లో కదలిక వచ్చింది. ఇరిగేషన్, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ అధికారులు స్థానికంగా కబ్జాలు జరిగిన ప్రాంతాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టారు. సన్‌సిటీ కాలనీలో వైసీపీ నేతతో పాటుగా మరికొందరు ఇరిగేషన్ స్థలాలను కబ్జా చేసిన విషయమై 4 రోజులుగా ఆంధ్రజ్యోతిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. దీనిపై గురువారం స్పందించిన అధికారులు సన్‌సిటీ కాలనీకి చేరుకున్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

సన్‌సిటీ కాలనీతో పాటు బుడమేరు పరివాహక ప్రాంతాల్లోని బుడమేరు బఫర్ జోన్లలో ఇరిగేషన్ స్థలం ఎంత ఉందనే దానిపై అధికారులు ఆరా తీశారు. అలాగే సన్‌సిటీ కాలనీలోని 32వ సర్వే నెంబరులో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలంలో అధికారులు 'సదరు స్థలం ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలం'గా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

డ్రోన్లతో సర్వే

స్థానికంగా ప్రభుత్వ స్థలం ఎంత ఉండాలి.. ఎంత ఉంది, ఎక్కడ అనధికారిక నిర్మాణాలు జరిగాయి అనే విషయమై టౌన్‌ప్లానింగ్ అధికారులు సర్వే నిర్వహించారు. ముఖ్యంగా సన్‌సిటీ కాలనీలో డ్రోన్ల సాయంతో సర్వే నిర్వహించి అక్రమ నిర్మాణాలను గుర్తించారు.

ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

పలుమార్లు కబ్జాకు గురవుతున్న ఇరిగేషన్ స్థలంలో కార్పొరేషన్ అధికారులు ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

బీచ్‌కు వెళితే టోల్ కట్టాలి..!

- పర్యాటకుల అసంతృప్తి
- వాహనాలకు కాకుండా మనుషులకు టోల్ ఏమిటంటూ వాగ్వాదం



గేట్ వద్ద అటవీశాఖ ఏర్పాటు చేసిన బోర్డు

కోడూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న కోడూరు మండల పరిధిలోని హంసలదీవి బీచ్ గేట్ వద్ద అటవీశాఖ అధికారులు టోల్ వసూలు చేయడంపై పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిల్లా ప్రధాన కేంద్రమైన మచిలీపట్నం మంగినపూడి బీచ్ వద్ద లేని టోల్ వసూల్ మారుమూల ఉన్న హంసలదీవి బీచ్ వద్ద ఏమిటని ఆశ్చర్యపోతున్నారు. ఎక్కడైనా టోల్ గేట్ అంటే వాహనాలకు మాత్రమే ఉంటుందని కానీ ఇక్కడ పెద్దలకు రూ.20, పిల్లలకు రూ.10 చొప్పున వసూలు చేస్తున్నారని ఇదెక్కడి విడ్డూరమంటూ ప్రజలు వాపోతున్నారు. పైగా బీచ్ వద్ద స్త్రీలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాట్లు లేవని, కనీసం టాయిలెట్‌కు వెళ్లేందుకు కూడా బాత్‌రూమ్ డోర్‌లాక్ తీయటం లేదని ఆరోపిస్తున్నారు. పర్యాటకుల సౌకర్యార్థం బీచ్ వద్ద ఎలాంటి ఏర్పాట్లు లేకపోవటం, సరైన మార్గం లేకపోవటంతో ఇప్పటికే పర్యాటకుల రాక రోజురోజుకీ తగ్గిపోతుండగా ఈ టోల్ వసూల్ పర్యాటకులకు మరింత భారంగా మారింది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాలకాయితిప్ప బీచ్ వద్ద టోల్ వసూల్ నిలిపివేయాలని కోరుతున్నారు.



టోల్ వసూలు చేస్తున్న అటవీశాఖ

ఇంకా ఆర్‌బీకేలుగానే ఆర్ఎస్‌కేలు!

- ప్రభుత్వం పేరు మార్చినా అమలు చేయని అధికారులు





తోట్లవల్లూరు (సౌత్), యాకమూరులో పేరు మారని కేంద్రాలు

తోట్లవల్లూరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం మారి టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం తమ పద్ధతులను మార్చుకోవటం లేదని విమర్శలు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను (ఆర్‌బీకే) ఏర్పాటు చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చి రైతు భరోసా కేంద్రాలను రైతు సేవా కేంద్రాలుగా (ఆర్ఎస్‌కే) మార్పు చేసింది. అధికారిక కార్యక్రమాల్లో ఆర్ఎస్‌కే అని పలుకుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు కేంద్రం ముఖద్వారాలపై ఆర్బీకేలుగానే దర్శనమివ్వండంతో టీడీపీ కార్యకర్తలు ఆక్షేపణ వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలను అధికారులు అమలు చేయటం లేదని, మండలంలో ఒక్కచోట కూడా రైతు సేవా కేంద్రం పేరు కనిపించటం లేదని, విమర్శిస్తున్నారు. దీనిపై ఓ ఉద్యోగిని వివరణ కోరగా బోర్డు పేరుమార్పునకు ప్రభుత్వం నిధులు ఇవ్వలేదని, తామే సొంతంగా రాయించాలని, అందుకు రూ.2 నుంచి రూ.3 వేల వరకు ఖర్చవుతుందని, అందుకే ఆర్‌బీకే పేరుని అలాగే ఉంచామన్నారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 480

వైభవంగా సుబ్రహ్మణ్య హవనం

మోపిదేవి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సుబ్రహ్మణ్య హవనం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు ప్రత్యేక పూజలు నిర్వహించి హవనం ప్రారంభించారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన 20 మంది దంపతులు హవనంలో పాల్గొనగా, అర్చక బృందం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్చరణలతో హవనాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం, జన్మ నక్షత్రం కృత్తికా నక్షత్రం సందర్భంగా హవనం నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించగా, పూర్ణాహుతి కార్యక్రమాన్ని రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెనిగండ్ల

గుడివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఘనవిజయం సాధించిపెడతామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజావేదికలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై గురువారం కూటమి నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల మాట్లాడుతూ పట్టణంలోని ఓటర్ల జాబితాను వార్డుల వారీగా సర్దుబాటు చేసుకుని సమన్వయంతో పని చేయాలని శ్రేణులకు సూచించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమష్టిగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి అభ్యర్థి ఆలపాటికి ఓటు పడేలా అవగాహన కల్పించాలని కోరారు. జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, దింట్యాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆలపాటికి మెజార్టీ తీసుకురావాలి

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీసీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మండలం నుంచి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని మండల పార్టీ అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి పిలుపునిచ్చారు. గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో 1473 ఓట్లు ఉన్నాయన్నారు. సీనియర్ నాయకుడు జంగం మోహనరావు, డీసీ అధ్యక్షుడు మల్లిపెద్ది సుబ్రహ్మణ్య చౌదరి, పాలేటి నాగ ఆంజనేయులు, కొడాలి రామరాజు, వీరమాచనేని శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల పాలకవర్గం

కెమ్ క్వెస్ట్-2025లో ఏఎన్నార్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించిన కెమ్ క్వెస్ట్-2025లో అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు క్విజ్, పోస్టర్ ప్రదర్శన, పీపీటీ తదితర విభాగాల్లో ప్రథమ స్థానంలో నిలిచారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలిపారు. కళాశాలలో గురువారం విజేతలు పి.శ్యాంప్రసాద్, కె.అంజలి, ఎన్.వాగ్దేవి, వి.వల్లి, జీ.కిరణ్‌లను అభినందించారు. కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ ఆర్‌కే ప్రసాద్, కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్.పద్మజ తదితరులు పాల్గొన్నారు.



గుండెకు భరోసా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి, వైద్యులు

గుండెకు భరోసా స్టెమీ

గుడివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కాలంలో గుండె సంబంధిత కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం స్టెమీ ఇంజెక్షన్‌తో గుండెకు భరోసా కల్పిస్తోందని ఏరియా ప్రభు త్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ ఇందిరా దేవి అన్నారు. ఏరియా ప్రభుత్వాసుపత్రిలో గురువారం స్టెమీ.. గుండెకు భరోసా కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. గుండెనొప్పికి ముందుగానూ ఇంజెక్షన్‌ను అందించాలని, రూ.45 వేలు విలువ చేసే ఇంజెక్షన్‌ను ప్రభుత్వాసుపత్రుల్లో కూడా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



పుప్పాల ఆంజనేయులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు

ఆదర్శ నాయకుడు పుప్పాల

గుడివాడ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణాధ్యక్షుడు పుప్పాల ఆంజనేయులు యువతకు ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. పుప్పాల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జీ, జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నేటి నుంచి రమాసహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : రమాసహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఉత్సవ కమిటీ తెలిపింది. శుక్రవారం నుంచి ఆరు రోజులపాటు జరిగే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, స్వామిని పెండ్లి కొడుకును చేయడం, అంకురార్పణ, ధ్వజారోహణ చేయనున్నారు. ఇలా రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఉత్సవ కమిటీ తెలిపింది.

మొవ్వ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు 10 నుంచి



కూచిపూడి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మహాకవి క్షేత్రయ్య ఆరాధ్య దైవం మొవ్వ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 10వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు దేవదాయశాఖ కార్య నిర్వహణాధికారి ఎస్.వి.సుబ్బారావు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది చలువ పందిళ్లు వేస్తున్నారు. తొలి రోజు స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడిని, పెండ్లి కుమార్తెను చేయటంతోపాటు మహాకవి క్షేత్రయ్య ఆరాధనోత్సవం, గ్రామ సంకీర్తన, విశేష పూజలు నిర్వహించనున్నారు. ముగింపు రోజు చక్రస్నానం, పూర్ణాహుతి, పవళింపు సేవ, విశేష పూజలు నిర్వహించనున్నారు.

తాగునీటి చెరువులు తక్షణం నింపాలి

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : వేసవిని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపుకోవాలని ఎంపీడీవో టి.విజయసారథి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ కొడాలి సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన మండల సమావేశంలో శాఖలవారీగా అధికారులతో సమీక్షించారు. హౌసింగ్ శాఖ కు సంబంధించి మండలంలో 708 గృహాల నిర్మాణాలు నిలిచిపోయాయని, మార్చి 31 నాటికి కనీసం శ్లాబ్ వరుకు పూర్తి చేయకపోతే నిధులు మురిగిపోతాయని హౌసింగ్ ఇన్‌చార్జి ఏఈ సురేంద్ర సభ దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి నిధులతో మండలంలో 79సీసీ రోడ్లు పనులు నిర్వహిస్తున్నామని, అలానే 3 బీటీ రోడ్లను కూడా నిర్మాణ పనులు చేస్తున్నట్టు రాంప్రసాద్ తెలిపారు. వివిధ శాఖల అధికారులతోపాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం : కుమార్ రాజా



కూచిపూడి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : యేసుక్రీస్తు చూపిన ప్రేమ, దయ, కరుణ మార్గాలు ప్రతీ ఒక్కరూ అనుసరించాలని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. మొవ్వ లైఫ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రీస్తు సువార్త మహాసభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మత పెద్దలు క్రీస్తు సందేశాలను అందించారు. ఈ సందర్భంగా ఆలపించిన క్రీస్తు గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సజీవ కీర్తనల సీడీని ఆవిష్కరించారు. దైవసేవకులు జాన్ వెస్లీ, వేమూరి పరిశుద్ధరాజు, అమ్మిని, విశ్వాసులు పాల్గొన్నారు.



పామర్రులో బుధవారం అర్ధరాత్రి డీఎస్పీ స్వాధీనం చేసుకున్న ఇసుక లారీలు

ఇసుక అక్రమ రవాణాను ఉపేక్షించం

● డీఎస్పీ ధీరజ్ వినీల్

పామర్రు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను ఓవర్ లోడ్‌తో రవాణా చేస్తే చర్యలు తప్పవని గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్ వినీల్ హెచ్చరించారు. బుధవారం అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మచిలీపట్నం-విజయవాడ ప్రధాన రహదారిపై గుడివాడ రోడ్డు బైపాస్ పై ఓవర్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఏడు టిప్పర్లను గుర్తించి, సీజ్ చేసి పామర్రు పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు తెలిపారు. డివిజన్‌లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన ఉపేక్షించేదిలేదన్నారు. విధి నిర్వహణలో పోలీసు సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలన్నారు.

గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు సృష్టించొద్దు

పామర్రు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ సరఫరాలో వినియోదార్లకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి.పార్వతీ హెచ్చరించారు. పామర్రులోని శ్రీప్రియా ఇండియన్ గ్యాస్ ఏజెన్సీని గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లతోపాటు ఇతర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినియోగదారులనుంచి గ్యాస్ సరఫరా చేసే బాయ్స్ ఎలాంటి రుసుం వసూళ్లకు పాల్పడుతున్నట్లు సమాచారం వస్తే ఏజెన్సీ నిర్వాహకులే బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. అనంతరం కురుమద్దాలి రాణి రైస్ మిల్లును తనిఖీ చేశారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించిన నగదు చెల్లింపుల్లో బకాయిలు లేకుండా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేయాలన్నారు. ధాన్యం సేకరణలో లక్ష్యం చేరుకోకపోవడం పట్ల మిల్లు యాజమాని నించి లిఖిత పూర్వకంగా వివరణ తీసుకున్నారు.



బిషప్‌గా మద్దాల పండు

గుడివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : నిబ్ కౌన్సిల్ చైర్మన్ ఆర్చ్ బిషప్ కాట్రగడ్డ మార్టిన్ నిర్వహణలో దేవుని సేవకులు విక్టరీ బాప్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దాల పండు చేస్తున్న సేవలను గుర్తించి బిషప్ ఆర్డినేషన్ చేశారు. రాష్ట్రంలో సువార్త సభలు నిర్వహిస్తూ, దైవసేవకుల సెమినార్లు, పలు సేవా కార్యక్రమాలకు నిర్వహిస్తున్న మద్దాల పండును బిషప్‌గా ఆర్డినేషన్ చేసినట్లు సికింద్రాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కాట్రగడ్డ మార్టిన్ తెలిపారు.

ఆర్‌కే వారియర్స్ రక్తదానం

గుడివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం అభినందనీయమని బీజేపీ టూటౌన్ అధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్‌కే) అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో పట్టణానికి చెందిన శ్యామల అనే మహిళకు శస్త్రచికిత్స నిమిత్తం రక్తం అవసరం కాగా ఆర్‌కే వారియర్స్ సభ్యులు స్పందించి రక్తదానం చేశారు. గాదె చరణ్, లంకా రాంబాబు, శ్యాం పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

పెదపారుపూడి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కృష్ణా - గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించుకునే బాధ్యత ప్రతీ ఒక్క టీడీపీ కార్యకర్తకు ఉందని టీడీపీ మండల అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రతష్టాత్మకంగా తీసుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): బైక్‌లో చీర ఇరుక్కుపోయి తలకు బలమైన గాయమై ఓ మహిళ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. శేరికల్వపూడి గ్రామానికి చెందిన కోన నాగేశ్వరరావు భార్య కోన నాగమల్లేశ్వరి బంధువుల దిన కార్యక్రమానికి వెళ్లారు. తమిరిశ వెళ్తుండగా నూజెండ్ల దాటిన తర్వాత చేపల చెరువు వద్దకు వెళ్లే సరికి భార్య చీర వెనుక చక్రంలో ఇరుక్కుపోవటం వల్ల ఆమె అదుపు తప్పి బైక్‌పైనుంచి కింద పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించగా, ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. గుడివాడ రూరల్ ఎస్సై చంటిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీల ఆదాయం పెంపునకు సహకరించాలి

నందివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ సర్పంచ్‌లు పన్ను వసూళ్లకు సహకరించి పంచాయతీ ఆదాయం పెంచుకోవటానికి సహకరించాలని ఈవోపీఆర్డీ అమీర్ బాషా కోరారు. మండల సర్వసభ్య సమావేశం ప్రజాపరిత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ పెయ్యల ఆదాం అధ్యక్షతన ఎంపీడీవో మల్లేశ్వరి అధ్యక్షతన నిర్వహించారు. పన్నుల వసూళ్లలో జిల్లాలో నాల్గవ స్థానంలో ఉందన్నారు. పంచాయతీ చేపల చెరువులు కొంతమంది పాట పాడుకున్న వాళ్లు చేయలేక వదిలివేయటం జరిగిందని, వాటికి కూడా పాటలు జరిగే విధంగా సహకరించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి చెరువులకు పంట కాలువల ద్వారా సాధ్యమైనంత వరకు నింపుకోవాలని ఇరిగేషన్ ఏఈ పవన్ చెప్పారు. శంకరంపాడు సర్పంచ్ కైలే సుబ్బారావు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి పంట కాలువ ద్వారా చెరువుకు నీళ్లు రావటం లేదన్నారు. చంద్రయ్య మురుగు కాలువ నీరు ఇంజన్లతో తోడి నింపుకుంటున్నామన్నారు. సంబంధిత అధికారులు చేపల చెరువు యజమానులకు నీళ్లు అమ్ముకుంటున్నారన్నారు. ఎంపీపీ పెయ్యల ఆదాం మాట్లాడుతూ బుడమేరు చేపల డబ్బులు పాట పెట్టి పంచాయతీకి జమ చేయకుండా సుమారు లక్షా 50 వేలు తమ సొంత ఖర్చులకు వాడుకోవటం దారుణమన్నారు. ఎక్సైజ్ అధికారి మాట్లాడుతుండగా, వెంకట రామాపురం సర్పంచ్ కాకరాల సురేష్ మాట్లాడుతూ నందివాడలో 7, తుమ్మలపల్లిలో ఆరు, అట్లాగే ప్రతీ గ్రామంలో ఎన్నెని బెల్టుషాపులకు పర్మిషన్లు ఇచ్చారో తెలపాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్న ఎంపీడీవో మల్లేశ్వరిని సీనియర్ సహాయకులు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ సర్పంచ్‌లు సత్కారం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఎంపిటిసిలు పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



గుడ్లవల్లేరు విద్యార్థుల ప్రతిభ

గుడ్లవల్లేరు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ జోన్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో ఏఏఎన్ఎం అండ్ వీవీఎన్ఎస్ఆర్ గుడ్లవల్లేరు ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు విజయం సాధించారని హైస్కూల్ ప్రిన్సిపాల్ లీనా సాతులూరి తెలిపారు.అవనిగడ్డలోని గోగినేనిపాలెం ఎన్‌జీ రంగా జిల్లాపరిషత్ హైస్కూల్‌లో జరిగిన 84వ గ్రిగ్ మెమోరియల్ ఉమ్మడి కృష్ణా జిల్లాల సెంట్రల్ జోన్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో తమ విద్యార్థులు విజయం సాధించారన్నారు.ఈ సందర్భంగా విజేతలను, పీఈటీలు పి.భూపాల్‌రెడ్డి, రాధాను యాజమాన్యం అభినందించింది.



గ్రిగ్ ఖోఖో విజేత ఎస్పీఎస్

గుడివాడ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఘంటసాల మండలం గోగినేనిపాలెంలో ఈ నెల 4,5 తేదీల్లో జరిగి 84వ గ్రిగ్ మెమోరియల్ సెంట్రల్ జోన్ ఆటల పోటీల్లో ఖో-ఖో విభాగంలో ఎస్పీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విజేతలుగా నిలిచినట్టు ఖో-ఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యలవర్తి శ్రీనివాసరావు, మద్దినేని సత్యప్రసాద్ తెలిపారు. విజేతలను అభినందించారు. డీవైఈవో ఐ.పద్మారాణి, షేక్ జాన్‌సాహెబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పీఈటీ మడకా ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏవో బోలెం అనంతలక్ష్మి

రైతులందరికీ ఈకేవైసీ చేయాలి

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): రబీ పంట నమోదు చేసుకున్న రైతులందరికీ ఈకేవైసీ నమోదు చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారిణి బోలెం అనంతలక్ష్మి అన్నారు. మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఏఈవోలకు, వీపీఏలకు వివిధ అంశాలపై శిక్షణా తరగతులు జరిగాయి. ఆన్‌లైన్‌లో రైతుల వివరాలు, భూముల వివరాలను నమోదు చేయించాలని తెలిపారు. పంట కోత ప్రయోగాలు, ఫారమ్ 1లో వెంటనే సబ్మిట్ చేయాలని కోరారు. ఏఈవో వి.అనిత, దేవనబోయిన అనూష తదితరులు పాల్గొన్నారు.



బూడిద, పల్లాకు తెగులు నివారణ చర్యలు చేపట్టాలి

గుడివాడ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): మినుముపై బూడిద, పల్లాకు తెగులు నివారణ చర్యలు చేపట్టాలని ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త లహరి అన్నారు. రామన్నపూడి తదితర గ్రామాల్లో గురువారం మినుము పంటను పరిశీలించారు. ఆకుకు తెగులు వస్తే ఆ మొక్కను తొలగించాలన్నారు. వ్యవసాయ శాఖ మండల విస్తరణాధికారిణి దేవనబోయిన అనూష, రైతులు పాల్గొన్నారు.



మోటివేషన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న పూర్ణచంద్రరావు

లక్ష్య సాధన దిశగా పయనించాలి

కూచిపూడి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): లక్ష్య సాధన దిశగా విద్యార్థులు పయనించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రగతి విద్యాసంస్థల నిర్వాహకులు పూర్ణచంద్రరావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. మొవ్వ ఎస్సీ బాలుర వసతిగృహంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభకు ప్రేరణ మోటివేషన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కృషి, పట్టుదలతో విద్యనభ్యసించినప్పుడు ఉత్తమ ఫలితాలు మన సొంతమవుతాయన్నారు. అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి బి.మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ అధికారి శ్యామ్యూల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీలర్లు సమయ పాలన పాటించాలి

పామర్రు, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): డీలర్లు సమయపాలనతో రేషన్ పంపిణీ చేయాలని, అవకతవకలకు పాల్పడకుండా వినియోగదారులకు అందించాలని తహసీల్దార్ గూడపాటి రవికాంత్ అన్నారు. పట్టణంలో రేషన్ దుకాణాలతోపాటు పెట్రోల్ బంకులను గురువారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. పెట్రోల్ బంకుల్లో ప్రతి సంవత్సరం స్టాంప్ వెరిఫికేషన్ జరిపించుకోవాలన్నారు. తనిఖీల్లో పీడీఎస్ డీటీ బంద్రెడ్డి రంగారావు, ఆర్ఐ ఎ.రాము, వీఆర్వోలు లీలాకృష్ణ, ఉషారాణి పాల్గొన్నారు.

మచిలీపట్నం



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	125, 134, 145
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.480	

మన కోసం మనం ట్రస్ట్‌కు మిక్కిలినేని రూ.50 వేల విరాళం



చల్లపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛ సుందర చల్లపల్లి సాధనలో భాగంగా అభివృద్ధి, సుందరీకరణ పనులు చేస్తున్న మన కోసం మనం ట్రస్ట్‌కు కార్మిక సంఘ నేత, చల్లపల్లి ప్రముఖులు మిక్కిలినేని పాపారావు రూ.50 వేల విరాళాన్ని అందజేశారు. కుమారుడు మిక్కిలినేని మధు, మనుమడు శశినిఖిల్‌తో కలిసి స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డీఆర్కే. పసాద్‌ను గురువారం కలిసి విరాళాన్ని అం దించారు. వీరు గతంలోనూ స్వచ్ఛ చల్లపల్లి ఉద్యమానికి విరాళం అందించారు.



పూర్ణాహుతి గావిస్తున్న అర్చక బృందం

వైభవంగా సుబ్రహ్మణ్య హవనం

మోపిదేవి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఐదో రోజు సుబ్రహ్మణ్య హవనం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాద రావు ప్రత్యేక పూజలు నిర్వహించి హవనం ప్రారంభించారు. ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన 20 మంది దంపతులు హవనంలో పాల్గొనగా, అర్చక బృందం శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణలతో హవనాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణ మహోత్సవం, జన్మ నక్షత్రం కృత్తికా నక్షత్రం సందర్భంగా హవనం నిర్వహించారు. ఆలయ అర్చకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు పర్యవేక్షించగా, పూర్ణాహుతి కార్యక్రమాన్ని రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.



మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో వాగ్వాదానికి దిగిన వైసీపీ కార్పొరేటర్ మేకల సుబ్బన్న

చెప్పకుండానే పనులు చేసుకుపోతున్నారు!

• కౌన్సిల్ సమావేశంలో వైసీపీ కార్పొరేటర్ మేకల సుబ్బన్న • అభివృద్ధి ఓర్వలేకే వైసీపీ విమర్శలు : నాగరాము

• వాడివేడిగా కౌన్సిల్ సమావేశం
• చర్చలేకుండానే మూడింటికి ఆమోదం

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం నగర పాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం గురువారం వాడిగావేడిగా జరిగింది. అజెండాలో కేవలం మూడు అంశాలు మాత్రమే ప్రవేశపెట్టగా ఎలాంటి చర్చ జరగలేదు. కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే వైసీపీ కార్పొరేటర్ మేకల సుబ్బన్న మాట్లాడుతూ, తమకు తెలియకుండానే టెండర్లు పిలుస్తూ పనులు చేసుకుంటూపోతున్నారని, అభివృద్ధి పనులు నిర్వహించే సమయంలో సలహాలు, సూచనలు తీసుకోవడం లేదని ధ్వజమెత్తారు. దీనికి దీటుగా టీడీపీ కార్పొరేటర్‌లు చిత్తజల్లు నాగరాము, మరకాని సమతాకీర్తి జవాబిచ్చారు. అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నందున చూడలేక కూటమి ప్రభుత్వంపై వైసీపీ కార్పొరేటర్లు విమర్శలకు దిగుతున్నారన్నారు. నగరంలో దోమల బెడద ఎక్కువయిందని, పారిశుధ్య పనులు సరిగా లేవని వైసీపీ కార్పొరేటర్లు అన్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు స్పందిస్తూ పారిశుధ్య పనులు ముమ్మరంగా చేయిస్తున్నామని, సిల్టు తీయిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ బాలాజీ నగరంలో పర్యటిస్తూ పారిశుధ్యంపై వార్నింగ్‌లు ఇస్తున్నారు కదా అని కొందరు వైసీపీ కార్పొరేటర్లు అన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందువల్ల ప్రజాప్రతినిధులతో జిల్లా కలెక్టర్ పర్యటించారన్నారు. దివ్యాంగుల పింఛన్లపై విచారణ జరపడంపై వైసీపీ కార్పొరేటర్లు తప్పుపట్టారు. పింఛన్లు అక్రమంగా తొలగించబోమని టీడీపీ కార్పొరేటర్లు అన్నారు. రెండున్నర గంటల సేపు తీవ్రమైన వాదోపవాదాలు జరిగాయి. టౌన్‌ప్లానింగ్, మునిసిపల్ ఇంజనీర్లను పిలిపించి వైసీపీ కార్పొరేటర్లు ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై టీడీపీ కార్పొరేటర్లు స్పందించారు. ఇప్పటి వరకు అధికారులందరూ వైసీపీ కార్పొరేటర్ల చెప్పుచేతల్లోనే ఉన్నారు కదా ఇప్పుడు అధికారులను నిలదీయడం ఏమిటని ధ్వజమెత్తారు. అజెండా అంశాల్లోకి వెళ్లాలని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ చెప్పినప్పటికీ టీడీపీ, వైసీపీ కార్పొరేటర్లు వాగ్వివాదం ఆపలేదు. రెండున్నర గంటల తరువాత అన్నీ ఆమోదించామంటూ టీడీపీ కార్పొరేటర్లు బయటకు వచ్చేశారు. మరో గంట సేపు అధికారులతో వైసీపీ కార్పొరేటర్లు వివిధ అంశాలపై ప్రశ్నించారు. అనంతరం మీడియాతో టీడీపీ కార్పొరేటర్లు మాట్లాడారు. రెండు అంశాలకు వైసీపీ కార్పొరేటర్లు రెండున్నర గంటల సేపు సమయాన్ని వృధా చేశారని, వైసీపీ కార్పొరేటర్ల వాదనలో పసలేదని మరకాని సమతాకీర్తి, చిత్తజల్లు నాగరాము అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వైసీపీ కార్పొరేటర్ల పప్పులు ఉడకటం లేదన్నారు. అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. టీడీపీ కార్పొరేటర్లు అన్నం ఆనంద్, దింటకుర్తి సుధాకర్, దేవరపల్లి అనితలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొమ్మారెడ్డి పట్టాభి

జగన్‌కు పిచ్చి ముదిరింది : కొమ్మారెడ్డి ధ్వజం

అవనిగడ్డ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): జగన్‌కు పిచ్చి ముదిరి 2.0 అంటూ పిచ్చి కూతలు కూస్తున్నాడని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఎద్దేవా చేశారు. అవనిగడ్డలో కృష్ణా గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సన్నాహక సమావేశంలో కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గత ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టినా బుద్ధి లేకుండాపోయిందన్నారు. ఇంకా 2.0 అంటూ పిచ్చికూతలు కూస్తున్నాడన్నారు. రానున్న ఎన్నికల్లో పట్టభద్రులంతా ప్రథమ ప్రాధాన్యత ఓటును కూటమి పార్టీలు బలపర్చిన టీడీపీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. కూటమి నేతలు బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్, అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, మోర్ల రాంబాబు, మెండు లక్ష్మణరావు, తుమ్మల చౌదరిబాబు, మెడబలిమి మల్లిఖార్జునరావు, మర్రే గంగయ్య, నడకుదుటి జనార్ధనరావు పాల్గొన్నారు.

రైతుల పొట్టకొట్టొద్దు : కరగ్రహారం సర్పంచ్



మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మడ అడవుల పేరుతో తమ భూములను అటవీ అధికారులు స్వాధీనం చేసుకోవాలన్ని నిరసిస్తూ కరగ్రహారం సర్పంచ్ నాగుల్‌మీరా గురువారం ఆందోళనకు దిగారు. అధికారులు మడ అడవుల పరిధిలోని భూములను స్వాధీనం చేసుకుని తమ పొట్టకొట్టొదని విజ్ఞప్తి చేశాడు. నాగుల్‌మీరా మాట్లాడుతూ, 20 ఏళ్లగా తీరభూములు సాగు చేసుకుని జీవిస్తున్నామని, తమ భూములను తమకే కేటాయించి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యను మంత్రి కొల్లు రవీంద్ర వద్దకు తీసుకుని వెళతామన్నారు.

సద్దుమణిగిన టీడీపీ, జనసేన వివాదం

గూడూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : గూడూరు మండలంలో జనసేన, టీడీపీ మధ్య నెలకొన్న స్వల్ప వివాదం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, జనసేన నేత బండ్రెడ్డి రామకృష్ణ చొరవతో సద్దుమణిగింది. నాలుగు నెలల క్రిత మండల టీడీపీ అధ్యక్షుడు పోతన స్వామి తనను అకారణంగా దూషించినందుకు క్షమాపణ చెప్పాలంటూ శారదాయియిపేటలో జనసేన నాయకుడు కనపర్తి వెంకన్న ఇంటి వద్ద జనసేన నాయకుడు శీరం సంతోష్, కనపర్తి వెంకటేశ్వరరావు, సమ్మెట గణపతి, చీర్ల నవీన్, జనసేన పెడన మండల ఉపాధ్యక్షుడు గుడివాడ వెంకటేశ్వరరావు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్ష చేస్తున్న వెంకన్న ఇంటి వద్దకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ, అమ్మిశెట్టి వాసు, కొరియర్ శ్రీను, బత్తిన హరిరామ్, పంచకర్ల సురేష్ వచ్చి పరామర్శించారు. పోతన స్వామి చేత క్షమాపణ చెప్పించడంతో వివాదం సమసిపోయింది.

పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలి



పెడనలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ, విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న కోటేశ్వరరావు

పెడన, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : పారిశుధ్యం మెరుగుకు ప్రజలు సహకరించాలని, తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా అందించాలని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గురువారం ఆయన పెడన పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుధ్య పరిస్థితిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బ్రహ్మపురంలో ఇంటింటి చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఎలా వేరు చేయాలో ఆయన బ్రహ్మపురం ప్రజలకు అవగాహన కల్పిం చారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ఎక్కడ బడితే అక్కడ వేయకుండా మునిసిపల్ వాహనాల్లో మాత్రమే వేయాలన్నారు. కాగా బస్టాండ్ సెంటర్‌లోని అన్న క్యాంటీన్‌ను ఆయన పరిశీలించారు. క్యాంటీన్‌లో అల్పాహారం తీసుకున్న కలెక్టర్ రుచిగానే ఉందని సం తృప్తి వ్యక్తం చేశారు. కమిషనర్ ఎం. గోపాలరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ హరికిషోర్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి మానవత సేవలు

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా విద్య, వైద్య సేవలతో పాటు అనాథలకు కూడా సేవలందిస్తున్నట్టు సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు గురువారం కలెక్టర్ డీకే బాలాజీకి తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణా డైరక్టరీని కలెక్టర్ డీకే బాలాజీ తన చాంబర్‌లో ఆవిష్కరించారు. సంస్థ అందిస్తున్న సేవలను, విజయవాడ బుడమేరు వరద బాధితులకు మచిలీపట్నం, గుడివాడ, విజయవాడ యూనిట్లు అందించిన సేవలను వివరించారు. నిమ్మకూరులో విద్యార్థులను కొందరిని తన కుమార్తె దత్తత తీసుకుందని జిల్లా చైర్మన్ పొట్లూరి వీర వెంకట శేషగిరిరావు తెలిపారు. జిల్లా కార్యదర్శి సీతాల ప్రసాద్, మానవత మచిలీపట్నం అధ్యక్షుడు పి.శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్ల వితరణ

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 130 శాఖల్లో 80 వేల మంది సభ్యులతో విద్యా వైద్య సేవలందిస్తోందని సంస్థ స్టేట్ కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు అన్నారు. మచిలీపట్నం చిలకలపూడిలో మునిసిపల్ హైస్కూల్ విద్యార్థులకు రూ. 15,500 విలువ గల 250 భోజనం ప్లేట్లు అందజేశారు. ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్మన్ పొట్లూరి వీరశేషగిరిరావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు దండమూడి జయలక్ష్మి, కార్యదర్శి శీతాల ప్రసాద్, మచిలీపట్నం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు ఉల్లి రంగారావు, సాయిప్రసాద్, అయ్యప్ప స్వామి, అశోక్‌కుమార్, హెచ్‌ఎం యు.వి. కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావుకు స్టేట్ కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ డైరీని అందజేశారు.

గ్రిగ్ పోటీల విజేతలు వీరే

ఘంటసాల, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్‌లో జరుగుతున్నగ్రిగ్ మెమోరియల్ బాలుర సెంట్రల్ జోన్ క్రీడలు, ఆటల పోటీలు గురువారంతో ముగిశాయి. హెచ్‌ఎం తమ్మన వేణుగోపాలరావు పర్యవేక్షణలో పీడీ మారుతి, ఉపాధ్యాయుడు బసవేశ్వరరావు, ఉపాధ్యాయు బృందం ఆ పోటీలను నిర్వహించారు. ఏడు నియోజకవర్గాల్లోని క్రీడాకారులు ప్రతిభను కనబర్చారు. జూనియర్స్ 200 మీటర్ల పరుగులో వి.అభిషిక్త్ (పెనమకూరు), సిహెచ్.నతీష్ (భట్లపెనుమర్రు), యోగేష్ (భట్లపెనుమర్రు), 400 మీటర్ల విభాగంలో వి.అభిషిక్త్ (పెనమకూరు), పి.బాబు (ఈడ్పుగల్లు), శ్రీహర్ష (ఈడ్పుగల్లు), 600 మీటర్లలో వి.అభిషిక్త్ (పెనమకూరు), ఎం.నారాయణ (ఆశ్రమ పాఠశాల -మోపిదేవి), ఈశ్రీహర్ష (ఈడ్పుగల్లు), లాంగ్ జంప్‌లో వి.అభిషిక్త్ (పెనమకూరు), కె.విజయతేజ (శ్రీకాకుళం), దుర్గాప్రసాద్ (పెనమలూరు) హై జంప్‌లో విజయతేజ (శ్రీకాకుళం), మనోహర్ (పామర్రు), జె.లక్ష్మీ రాఘవేంద్ర (పామర్రు) ప్రతిభను చాటారు. షార్ట్ పుట్‌లో కె.ధనుష్ కుమార్ (ఈడ్పుగల్లు), ఎం.దుర్గా ప్రసాద్ (పెనమలూరు), కె.మునీష్ (భట్లపెనుమర్రు), డిస్కస్ త్రో లో కె.మునీష్ (భట్లపెనుమర్రు), ఎం.దుర్గా ప్రసాద్ (పెనమలూరు), వై.వరుణ్ తేజ్ (పామర్రు) విజేతలుగా నిలిచారు. సీనియర్ బాలురు 800 మీటర్లలో పరుగులో ఆర్.రాజేష్ (గన్నవరం), కె.వెంకటేష్ (గొడవర్రు), ఎస్.భాను ప్రసాద్ (పెనమలూరు), మూడు వేల మీటర్ల పరుగులో కె.వెంకటేష్ (గొడవర్రు), ఎస్.భాను ప్రసాద్ (పెనమకూరు),. ఆర్.రాజేష్ (గన్నవరం), మూడు కిలోమీటర్ల నడకలో పి.అనిల్ (గొడవర్రు), కె.గౌరి శంకర్ (పామర్రు), ఎస్.యోగేశ్వర్ (జడ్పీహెచ్ఎస్ - మొవ్వ), లాంగ్‌జంప్‌లో డి.దయాకర్ (పామర్రు), కె.సతీష్ (చిన్న గొల్లపాలెం), కె.గౌరి శంకర్ (పామర్రు), ట్రిబుల్ జంప్‌లో డి.దయాకర్ (పామర్రు), కె.గౌరి శంకర్ (పామర్రు), కె.రోషన్ (శ్రీకాకుళం), షాట్‌పుట్‌లో బి.అశ్విన్ (గొడవర్రు), బి.దానియేల్ (గొడవర్రు), ఎం.హర్ష వర్ధన్ (భట్లపెనుమర్రు), డిస్కస్ త్రోలో బి.అశ్విన్ (గొడవర్రు), బి.దానియేలు (గొడవర్రు), ఎం.హర్షవర్ధన్ (భట్లపెనుమర్రు), హై జంప్‌లో డి.దయాకర్ (పామర్రు), కె.రాహుల్ (శ్రీకాకుంళం), డి.చక్రి మాజేరు గెలుపొందారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఏకే 47 వినియోగంపై ఏఆర్ పోలీసులకు శిక్షణ

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులకు రెండు వారాల శిక్షణ ను పోలీసు శిక్షణా కేంద్రంలో శిక్షణా ఏఆర్ ఎస్పీ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ శిక్షణలో ఏకె 47 అత్యవసర పరిస్థితిలో ఎలా ఉపయోగించాలో వివరించారు. ఏఆర్ డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ఐ శంకరప్రసాద్ పాల్గొన్నారు.

గీత కార్మికుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

బంటుమిల్లి, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): మద్యం షాపుల ఏర్పాటు కోసం గీత కార్మికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బంటుమిల్లి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. గౌడ కులానికి కేటాయించిన షాపులకు దరఖాస్తు గడువులను ఫిబ్రవరి 8 సాయంత్రం 5 గంటల వరకు పొడిగించారన్నారు. తమ దరఖాస్తులను ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో సమర్పించుకోవాలన్నారు. కుల ధ్రువీకరణ, నివాస ధ్రువీకరణ పత్రాలు జతచేసి రూ.2 లక్షల నాన్ రిఫండబుల్ రుసుము చెల్లించాలన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణోత్సవాలు నేటి నుంచి



చల్లపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : చల్లపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో 47వ వార్షిక కల్యాణ మహోత్సవాలు శుక్రవారం నుంచి జరుగనున్నాయి. శుక్రవారం ఉదయం కలశ ప్రతిష్ఠ, అఖండ జ్యోతి, మూలవిరాట్‌లకు అభిషేకాలు, మధ్యాహ్నం స్వామి వారి కల్యాణోత్సవం, అనంతరం అన్నసమారాధన నిర్వహించనున్నారు. శనివారం ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహిస్తారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

మైనర్లు మోటార్ సైకిళ్లు నడపొద్దు

చల్లపల్లి, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : మైనర్లు మోటారు సైకిళ్లు నడపరాదని మచిలీపట్నం అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.సత్యనారాయణ హెచ్చరించారు. రామానగరంలోని నాగార్జున పబ్లిక్‌స్కూల్ విద్యార్థులకు గురువారం రహదారి భద్రత, రవాణా శాఖ చట్టాలపై అవగాహన కల్పించారు. మైనర్ బాలలు నడిపిన వాహనాల కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదాలు, జరిగిన ప్రాణనష్టాలు వివరించారు. రహదారి భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు మైనర్లతోపాటు వాహన యజమానులు సైతం ఇబ్బందుల్లో పడతారన్నారు కరస్పాండెంట్ దోనేపూడి మురళీకృష్ణ, ఆర్టీఏ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నందమూరు, బర్రిపాడు పాలకేంద్రాల్లో పాడిరైతులను సత్కరిస్తున్న కృష్ణామిల్క్‌యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు

పాడిరైతులకు అండగా కృష్ణా మిల్క్ యూనియన్

కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని

పెడన/పెడన రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కృష్ణామిల్క్ యూనియన్ వజ్రోత్సవాలను పురస్కరించుకుని పాడిరైతు సంక్షేమం మన మతం- అలుపెరుగని సేవ మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు నందమూరు పాలకేంద్రాన్ని సందర్శించారు. కేక్ కట్ పలువురు పాడి రైతులను ఘనంగా సత్కరించారు.

మిల్క్ యూనియన్ పాడిరైతులకు ఉండగా ఉండి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. యూనియన్‌కు పాలు సరఫరా చేస్తున్న పాడి రైతులను ఆయన ఘనంగా సన్మానించారు. యూనియన్ జిల్లా పాలకవర్గ అధ్యక్షుడు అర్జా వెంకటనగేష్, ట్రస్టు డైరెక్టర్ కాగిత జయరాం, ఫీడ్ కమిటీ సభ్యుడు మోతుకూరి వెంకటేశ్వరరావు, పాల సంఘం అధ్యక్షుడు నెక్కంటి వెంకట సుబ్బారావు, గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సూపర్‌వైజర్ పెయ్యేటి బసవరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి : మిల్క్‌యూనియన్ వజ్రోత్సవాలను పురస్కరించుకుని బర్రిపాడు లో చైర్మన్ చలసాని అంజనేయులు కేక్ కట్ చేసి పలువురు పాడి రైతులను ఘనంగా సన్మానించారు. పెడన జడ్పీటీసీ సభ్యుడు అర్జా నగేష్, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కాగిత జయరామ్, మోతుకూరి వెంకటేశ్వ రరావు, మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘం అధ్యక్షుడు జగన్నాధరావు, సూపర్‌వైజర్ వరప్రసాద్, వేతన కార్యదర్శి గోపాలం, రైతులు పాల్గొన్నారు.

కోళ్లు చనిపోతుంటే సమాచారం ఇవ్వాలి

అవనిగడ్డ రూరల్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : కోళ్లు హఠాత్తుగా చనిపోతుంటే కోళ్ల ఫారాల యజమానులు, రైతులు తక్షణం సమాచారాన్ని పశువైద్యాధికారులకు అందజేయాలని అవనిగడ్డ ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు బి.సాంబశివరావు కోరారు.

కోళ్లు ఆకస్మికంగా చనిపోతుంటే 833344812 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు గాయాలు

అవనిగడ్డ, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డ వీవర్స్ కాలనీ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ఆర్టీసీ డ్రైవర్ పుట్టి నాగమల్లేశ్వరరావు కు గాయాలయ్యాయి. తన కుమార్తె, మనమరాలుతో కలసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా, ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనటంతో నాగమల్లేశ్వరరావు తొడ ఎముక విరిగింది. ఆయన మనుమరాలికి స్వల్ప గాయాలయ్యాయి. అవనిగడ్డ ఏరియా ఆసుపత్రికి తరలించి, ప్రథమ చికిత్స అనం తరం మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలి : వేదవ్యాస్

మచిలీపట్నం టౌన్, ఫిబ్రవరి 6 (ఆంధ్రజ్యోతి) : వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ స్పీకర్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. తన కార్యాలయం వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో తాగునీటి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.